నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 14-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 264 పేజీలు:6 వెల: రూ.1/-

సంస్కృతి, సంప్రదాయాన్ని విలువలను ప్రతిబింబింప చేసేదే మాతృభాష

సూర్యాపేట జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:జిల్లాలోని కోదాడ నియోజకవర్గ పరిధి నడిగూడెం ఘడిలో జరిగిన దివంగత కొమర్రాజు వెంకట లక్ష్మణ్ రావు శత వర్ధంతి వేడుకల్లో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి , సహచర మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో కలసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాన్ని విలువలను ప్రతిబింబింప చేసేదే మాతృభాష అని ఆయన అభివర్ణించారు. అలాంటి మాతృభాషపై మమకారం పెంపొందించుకోవడంతో పాటు పట్టు సాధించే దిశగా నిరంతర ప్రయత్నం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మాతృ భాష పరిరక్షణకు పాటు పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. అమ్మ మీద ఉన్నంత ప్రేమ మాతృభాష మీద ఉండాలని ఆయన కోరారు. సృష్టిలో ప్రాణి జీవనానినికి అమ్మ ఎంతటి అవసరమో, అదే ప్రాణి జీవితంలో మనుగడ సాధించడానికి భాష అంతటి అవసరంగా గుర్తించ గలిగిన రోజునే మాతృభాష కాపడబడుతుందని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో భాష దూరభిమానం ఎంతమాత్రం కాకూడదని మంత్రి జగదీష్ రెడ్డి హితవు పలికారు.అదే సమయంలో మాతృభాష దూరభిమానం కాకూడదనిచెప్పారు. రోజు రోజుకు పరాయి బాష మీద పెరుగుతున్న మోజును తగ్గించుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన సుస్పష్టంగా వెల్లడించారు. అయితే అవసరం కోసం పరాయి భాషను నేర్చుకోవడాన్ని తప్పు పట్టడం లేదన్నారు.ఎలాంటి పరిస్థితులలో ఉత్పత్తుల భాషను ఇతర భాషల్లోకి తర్జుమా చేయలేమన్న వాస్తవాన్ని గుర్తించగలిగితే మాతృభాషకు ఉన్న ప్రాముఖ్యత ఇట్టే తెలిసి పోతుందన్నారు.అలాంటి ప్రయత్నం 100 ఏండ్ల కిందటే కొమర్రాజు వెంకట లక్ష్మణ్ రావు లాంటి ఉద్దండులు మొదలు పెట్టారని, మాతృభాష పటిష్ఠతకు పునాదులు వేసిన దివంగత కొమర్రాజు లక్ష్మణ్ రావు తెలుగు భాషా వైతాళికుడు అని ఆయన కొనియాడారు.

ఏపీ విద్యార్థులకు తెలంగాణలో రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వాలి?..

– ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్, జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో ఏపీ విద్యార్థులు ఎలా రిజర్వేషన్లు కోరుతారని హైకోర్టు ప్రశ్నించింది. కాంపిటేటివ్ అథారిటీ కోటాలో ఏపీ విద్యార్థులకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వాలన్న సందేహాన్ని లేవనెత్తింది. కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100% సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 3న జారీచేసిన 72 జీవోకు వ్యతిరేకంగా ఇద్దరు ఏపీ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ నామారాపు రాజేశ్వర్‌రావుతో కూడిన హైకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఏపీ విభజన అనంతరం రెండు రాష్ట్రాల విద్యార్థులకు సమాన అవకాశాలను కల్పించేందుకు 15% సీట్లను రిజర్వు చేశారని, దానికి విరుద్ధంగా ఇప్పుడు 72 జీవో జారీ అయిందని పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు.దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఆలిండియా కోటాలో 15% సీట్లు ఉన్నప్పుడు మిగిలిన సీట్లు తెలంగాణ విద్యార్థులకే చెందుతాయి కదా? అని ప్రశ్నించింది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదన వినిపిస్తూ.. రాష్ట్ర విభజన నాటికి ఉన్న సీట్లకే 15% రిజర్వేషన్లు పరిమితమని తెలిపారు. చట్టం అంతవరకే అనుమతి ఇచ్చిందని, ఆ సీట్లలో ఏపీ రాష్ట్ర విద్యార్థులు రిజర్వేషన్లు పొందుతున్నారని చెప్పారు. 2014 తర్వాత ఏర్పాటైన కాలేజీల్లో 15% సీట్లు ఆలిండియా కోటాలోకి పోయాక మిగిలిన సీట్లు తెలంగాణ విద్యార్థులకే చెందుతాయని, ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం 72 జీవో జారీచేసిందని వివరించారు. కొంత గడువిస్తే పూర్తి వివరాలతో సమగ్రంగా కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పడంతో అందుకు ధర్మాసనం అనుమతించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ఈ లోగా అడ్మిషన్ల కోసం పిటిషనర్లు దరఖాస్తు చేసుకునేందుకు, రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అనుమతించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఈ అడ్మిషన్లు తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది.

తెలంగాణను కించపరిస్తే సహించం.. బొత్స వ్యాఖ్యలపై మంత్రి సబితా మండిపాటు

హైదరాబాద్, జులై 13: తెలంగాణ విద్యావ్యవస్థ గురించి ఏపీ విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. రాష్ట్రాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. బొత్స చేసిన వ్యాఖ్యలను ఉప సంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

ఏపీలో విద్యా వ్యవస్థ బాగుంటే లక్ష మంది విద్యార్థులు ఎందుకు తగ్గారని ఆమె ప్రశ్నించారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటే ఏపీ మాత్రం విరుద్ధంగా మాట్లాడడం శోచనీయమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుగు పరుస్తున్నారని తెలిపారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఏర్పడిన తరువాత 1050 గురుకులాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. తెలంగాణలో ఒక్కో విద్యార్థి పైన రూ.లక్ష 50వేలను ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు ఓఆర్‌సీసీ కింద ప్రతి విద్యార్థికి రూ. 2 .50 లక్షలు ఖర్చు చేస్తున్నామని అన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో రెండు సార్లు ఉపాధ్యాయులను బదిలీలు చేశామని గుర్తు చేశారు. కొంత మంది ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లడం వల్ల బదిలీలు ఆగాయని తెలిపారు.

నేటి కందం– నేటికీ అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కలం బానిసమను విడుదని
పిలుస కాంగ్రెస్సు బాటు ఆశ్రయించుని
నేరుస పొచ్చరికస్తుడి
ప్రారంభించిరి ప్రకాశిత రణమును తుటిలోన

–రాధశ్రీ

(జులై 14 "క్విట్ ఇండియా" తీర్మానాన్ని కాంగ్రెసు సభలో ఆమోదింపబడిన రోజు..) సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం, మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం

ఖమ్మం, జులై 13: (నేటినిజం ప్రతినిధి): గురువారం స్థానిక టీటీడీసి మీటింగ్ హల్–నందు జిల్లావైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం, మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం మరియు నేషనల్ డీవార్మింగ్ డే కార్యక్రమాలపై వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మాలతి మాట్లాడుతూ...ఈ నెల 19 తేదీన జరగబోయే ఎన్డీడి కార్యక్రమాన్ని పిల్లల అందరికీ డీ వార్మింగ్ మాత్రలు మింగించాలని, ఆగస్టు నెలలో జరగబోయే మిషన్ ఇంద్రధనస్సు మరియు ఫైలేరియా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాలు అమలు చేయడానికి తగిన ఏక్షన్ ప్లాన్ చేసి పగడ్బందిగా అమలు చేసి విజయవంతం చేయాలని కోరారు ఈ పై కార్యక్రమాలు సంబంధించి వరల్డ్ హెల్త్ ఆర్గనజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ రాజేంద్ర సింగ్, ఎన్ఎమ్ డాక్టర్ ప్రశాంత్ లు శిక్షణను ఇస్తారు,కాబట్టి మీరు శ్రద్ధగా విని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని చెప్పారు. అలాగే సీజనల్ వ్యాధులను అరికట్టుటకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మాతాశిశు సంరక్షణ,వ్యాధి నిరోధక టీకాలు, ప్రభుత్వ ఆపత్రుల్లో కాన్పులు పెంచాలని చెప్పారు. ముఖ్యంగా డెంగ్ వ్యాధి లక్షణాలు, చికిత్సలు, పరీక్షలు, వ్యాప్తి చెందే మార్గాలు గురుంచి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు అలాగే అనుబంధ శాఖల సహకారంతో గ్రామాలలో పగడ్బంది చర్యలు చేపట్టి వ్యాధి నివారణ కార్యక్రమాలు అమలు చేయాలని కోరారు.

బ్లీడింగ్ చెక్కర్స్ ను నియమించి స్ప్రేయింగ్ కార్యక్రమం చేనిచలని, హై రిస్క్ గ్రామాలను గుర్తించ ఎక్కువ శ్రద్ధ పెట్టి వ్యాధులు ప్రబలకుండా నియంత్రించాలని ఆదేశించారు. తదనంరం శిక్షకులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం, మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమం మీద శిక్షణను ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డీఐఒ డాక్టర్ ప్రమీల, పీఓఎమ్సి హెచ్ డాక్టర్ సైదులు, డీఎమ్ఓ డాక్టర్ లక్ష్మినారాయణ, వైద్యాధికారులు, సూపరవైజర్ లు, డెమో సాంబశివరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, జులై 13: తెలంగాణలో రైతాంగానికి అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగం విషం కక్కుతున్న ప్రతి పక్షాలకు ప్రజలు వాతలు పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా గురువారం మహేశ్వరం నియో జకవర్గం కందుకూరు మండల కేంద్రంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటలు కరెంట్ఇచ్చి రైతుల కష్టాలు పోగొడితే ప్రతిపక్షాలకు కండ్లు మండుతున్నా యని ఆరోపించారు.రైతులు సంతోషంగా ఉండడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదన్నారు. బీజేపీ బోర్లకు మీటర్లు బిగిస్తామని అంటుండగా కాంగ్రెస్ నాయకులు మూడు గంటల విద్యుత్ ఇస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తేవడానికి ప్రయత్నిసున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేస్తామని అంటున్నారని పేర్కొన్నారు.దేశంలో బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ పాల నను కోరుకుంటుంటే ప్రతి పక్షాలకు మింగుడు పడడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని కోరారు. రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్‌తో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని పేర్కొన్నారు.పంటల ఉత్పత్తులో తెలంగాణ పంజాబ్‌ను దాటిందని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరంతరం సీఎం కేసీఆర్ రైతుల మేలు గురించే ఆలోచిస్తారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఆయచితం శ్రీధర్, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు క్రిష్ణారాంభూ పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, జులై 13: రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ లాంటి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. స్వదేశంలో విమర్శిస్తే ప్రజలకు తెలుస్తుంది అనే భయంతో అమెరికాలో రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని విద్యుత్ వ్యతిరేక వ్యాఖ్యలతో బయట పెట్టుకున్నాడని మంత్రి దుయ్యబట్టారు. తక్షణమే రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి తెలంగాణ రైతంగానికి క్షమాపణలు చెప్పకుంటే వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రైతులను అవమానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవహార శైలికి నిరసనగా..మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలోని విద్యుత్ భవన్ ఎదుట గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు నిరసన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి తీరును మంత్రి దుయ్యబట్టారు.

దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ వల్ల రైతుకు ఎన్నడు ప్రయోజనం చేకూరలేదని.. వారి పాలనలో కరెంటు లేక రైతు ఆగమయిందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పగటిపూట మూడు గంటలు, రాత్రిపూట మూడు గంటలు మాత్రమే కరెంటు ఇచ్చి అన్నదాత ఆగమయ్యేలా చేశారని విమర్శించారు. మళ్లీ 3 గంటల కరెంటుతో రైతును ఆగం చేయాలని రేవంత్ కుట్ర చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిన్న ధరణి, నేడు కరెంటు..భవిష్యత్తులో రైతుబంధు, రైతు బీమా సహా సంక్షేమ పథకాలు ఏవీ వద్దంటడని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటే ఓర్వలేక రేవంత్ రెడ్డి కుట్రలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో విద్యుత్ ఉద్యోగులు సిబ్బంది గ్రామాలకు వెళ్తే రైతులు, ప్రజలు దాడి చేస్తారనే భయంతో బిక్కుబిక్కుమని గడిపేవారని..తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపించామన్నారు. రైతు వ్యతిరేక రేవంత్ కు రైతులే తగిన గుణపాఠం చెప్తారన్నారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, రైతుబంధు సమితి పట్టణ అధ్యక్షుడు గోనెల రాములు, తదితరులు పాల్గొన్నారు.

జూలై మాసంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 300 మంది బీసీలకు చెక్కుల పంపిణీ - రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

– జూలై 15 నుంచి బీసి కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ

–ప్రతి నెలా బీసి కులవృత్తుల ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ

–చివరి లబ్దిదారుడికి సహాయం అందే వరకు పథకం కొనసాగింపు

సంగారెడ్డి, జులై 13 (నేటినిజం ప్రతినిధి): జులై 15 నుంచి బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ నుంచి బీసీ కుల వృత్తులు, చేతి వృత్తులకు ఆర్థిక సాయం పథకం అమలుపై మంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ కుల వృత్తులను సంరక్షించేందుకు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక చర్యలు తీసుకున్నారని అన్నారు. కుల వృత్తులు చేతివృత్తులు చేసుకునే వారికి ప్రోత్సాహం అందిస్తే ఎదుగుతారనే ఉద్దేశంతో లక్ష రూపాయలు గ్రాంట్ అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, ఈ పథకాన్ని జూన్ 9వ తారీఖున సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభించారని మంత్రి పేర్కొన్నారు. జూన్ 20 వరకు బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం కోసం 5 లక్షల 28 వేల దరఖాస్తులు స్వీకరించామని, అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సహాయం అందే వరకు ఈ పథకం కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. జూలై మాసంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 300 మందికి జూలై 15 నుంచి లక్ష రూపాయలు చెక్కుల పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. బీసీ కులవృత్తుల ఆర్థిక సహాయం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని, చివరి లబ్దిదారుడికి సహాయం అందే వరకు ప్రతి నెలా చెక్కుల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. బీసీ కులవృత్తులు, చేతి వృత్తుల కింద దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారందరికి దశల వారీగా పథకం అమలవుతుందని, ప్రతి నెల లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. జులై 15 నుంచి బీసీ కుల వృత్తులకు, చేతి వృత్తుల చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే సమక్షంలో ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సహాయం అందుకున్న లబ్దిదారులు వారికి నచ్చిన చోట అవసరమైన పరికరాలు కొనుగోలు చేసి కులవృత్తి చేసుకోవచ్చని, నెల రోజుల లోపు అధికారులు సంబంధిత లబ్దిదారుని యూనిట్ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని మంత్రి తెలిపారు.

బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుద్ర వెంకటేశం మాట్లాడుతూ, బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం పథకం కింద దరఖాస్తు చేసుకున్న 5.28 లక్షల అభ్యర్థులలో 15 కుల వృత్తుల, చేతి వృత్తుల వారికి మొదటి ప్రాధాన్యం అందించాలని, ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన లబ్దిదారుల వివరాలను జిల్లా ఇంఛార్జి మంత్రిచే ఆమోదింప చేసుకొని జూలై 15 నుంచి చెక్కుల పంపిణీ ప్రారంభించాలన్నారు. బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం కోసం వచ్చిన ఏ దరఖాస్తును తిరస్కరించడం లేదని, దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారందరికి దశల వారీగా పథకం వర్తింపజేయాలని ప్రభుత్వంనిర్ణయించిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ, జిల్లాలో లక్ష రూపాయల ఆర్థిక సాయం కొరకు 20894 దరఖాస్తులు వచ్చాయని, ప్రాధాన్యతపరంగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్, తదితరులు పాల్గొన్నారు. వీడియో కానఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,ఆర్ డి ఓ లు,ఎంపిడిఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్లైన్ పెండింగ్ మొత్తం రేపటి లోగా పూర్తి చెయ్యాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లలకు ఆదేశించారు.

నేడే చంద్రయాన్-3 ప్రయోగం

శ్రీహరికోట, జూలై 13: చందమామను అందుకోవాలన్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కల ఆచరణ రూపం దాల్చబోతున్నది. చంద్రయాన్ –3 శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు నింగిలోకి దూసుకుపోనున్నది. 2019లో చెదిరిన కలను ఈసారి నిజం చేసి చూపాలన్న పట్టుదలతో ఇస్రో శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రయోగానికి శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో సర్వం సిద్ధమైంది.

శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రిని సందర్శించిన నితిన్ గడ్కరీ

తిరుపతి జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్): కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం తిరుపతి లోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు ఉన్నాయని, ఇక్కడ నిరుపేద చిన్నారులకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.గుండె, ఊపిరితిత్తులు తదితర అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చెన్నై, హైదరాబాద్ లాంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఇవి ఎంతో ఖర్చుతో కూడుకున్నవని అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలోని ఈ ఆసుపత్రిలో ఇప్పటివరకు దాదాపు 1600 గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఉచితంగా చేశారని, దీన్ని భగవంతుని సేవగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా అవయవమార్పిడికి సంబంధించిన డాక్టర్ల కొరత ఉందని, మరింత మందికి శిక్షణ అవసరమని చెప్పారు.ఆసుపత్రిలోని ఐసీయు, ఔట్‌పేషెంట్ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వార్డులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఈఈ కృష్ణారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రరూపం దాల్చిన యమునా నది

– ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి వరద నీరు

న్యూఢిల్లీ జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: యమునా నది ఉగ్రరూపం దాల్చింది. గురువారం ఉదయం 7 గంటలకు వరద ఉధృతి వల్ల ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి 500 మీటర్ల దూరంలో వరద నీరు ప్రవహిస్తోంది. హర్యానాలోని ఓ బ్యారేజి నుంచి నీటిని యమునా నదిలోకి విడుదల చేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది.గురువారం ఉదయం 7 గంటలకు యమునా నదిలో నీటి మట్టం 208.46 మీటర్లకు చేరింది. ఇది ప్రమాద స్థాయి కన్నా మూడు మీటర్లు ఎక్కువ. హర్యానాలోని హత్నికుండ్ జలాశయం నుంచి నీటిని యమునా నదిలోకి విడుదల చేస్తుండటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ బ్యారేజి నుంచి నీటిని విడుదల చేయకుండా చర్యలు తీసుకోవాలని కేజ్రీవాల్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీనిపై కేంద్రం స్పందిస్తూ, బ్యారేజ్‌లో మితిమీరి ఉన్న నీటిని విడుదల చేయవలసి ఉంటుందని చెప్పింది. భారీ వర్షాల వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో విపరీతమైన విధ్వంసం జరిగింది. అక్కడి నుంచి నీరు ఈ బ్యారేజ్‌లోకి వస్తోంది.

ఢిల్లీలోని సివిల్ లైన్స్ ఏరియాలో రింగ్ రోడ్డు వరదలో చిక్కుకుంది. మజ్ను కా తిల–కశ్మీరీ గేట్ ఐఎస్‌బీటీ మార్గాన్ని మూసివేశారు. ఇక్కడి నుంచి దాదాపు 500 మీటర్ల దూరంలో కేజ్రీవాల్ నివాసం, ఢిల్లీ శాసన సభ ఉన్నాయి. హర్యానాలోని బ్యారేజ్ నుంచి నీటి ప్రవాహం గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి తగ్గే అవకాశం ఉందని కేంద్ర జల కమిషన్ తెలిపింది. పాత ఢిల్లీ వరద ప్రభావిత ప్రాంతం కావడంతో నిగంబోధ్ ఘాట్ శ్మశాన వాటికను ఉపయోగించవద్దని అధికారులు హెచ్చరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 12 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సేవలందిస్తున్నాయి.ఢిల్లీ నగరంలో రెండు రోజుల నుంచి భారీ వర్షాలు లేవు. అయితే యమునా నదిలోకి హర్యానా నుంచి నీటిని విడుదల చేస్తుండటం వల్ల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. యమునా నదిలో నీరు ఆల్ టైమ్ హైలో ఉంది.వజీరాబాద్‌లోని సిగ్నేచర్ బ్రిడ్జ్ సమీపంలో, గర్హి మండు గ్రామం వరద నీటిలో మునిగిపోయింది. ఐటీఓ, కశ్మీరీ గేట్, జీటీ కర్నాల్ రోడ్, బోట్ క్లబ్, మోనాస్టరీ మార్కెట్, నీలి ఛత్రి టెంపుల్, యమునా బజార్, నీమ్ కరోలీ గోశాల, విశ్వకర్మ కాలనీ, న్యూ ఉస్మాన్‌పూర్ తదితర ప్రాంతాల్లో నీరు చేరింది.

విశ్వవిద్యాలయ పట్టాలు చిత్తు కాగితాలుగానే మిగిలి పోతున్నాయా?!

దేశవ్యాప్తంగా 117 బిలియన్ డాలర్ల విద్యావ్యాపారం జరుగుతూ దినదినం వేగంగా పెరుగుతున్నది. డిగ్రీ పట్టాలు సులభం లభిస్తున్నప్పటికీ ఉత్తీర్ణులైన యువతలో ఉగ్యోగసాధన నైపుణ్యాలు అడుగంటిపోతూ, నిరుద్యోగం క్రమంగా పెరుగుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం 2018లో దేశవ్యాప్తంగా 64.7 లక్షల విద్యార్థినీవిద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందగా, 20 లక్షల యువత పీజీ పట్టాలు పొందారు. డిగ్రీ పొందిన యువతలో సాంప్రదాయ బిఏ, బికాం, బియస్సీ, లా, ఇంజనీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్ లాంటి కోర్సులు పూర్తి చేయడం గమనించారు. డిగ్రీ, పీజీ పట్టాలు పొందిన యువ భారతీయులు ఉద్యోగ ఉపాధులు కొరవడి డిగ్రీ సర్టిఫికెట్లు నాలుక గీసుకునే కాగితాలుగా మారి యువతను ఎగతాళిగా, జాలిగా చూస్తున్నాయి. ప్రతి ఏట దేశంలో దాదాపు 15 లక్షల వరకు ఇంజనీరింగ్ పట్టాలు పొందిన యువత మార్కెట్‌లో ఉద్యోగాల వేటలో విఫలయత్నాలు చేస్తూ అలసి సొలసి నీరసపడి పోతున్నారు.

నిరుద్యోగ సంక్షోభంలో భారతం:

ప్రతి ఏట 60-70 లక్షల యువత డిగ్రీలు పొందునప్పటికీ వేలల్లో కూడా అర్హతకు తగిన ఉద్యోగాలు దొరకడం లేదు. అర్హతకు తగిన ఉద్యోగాలు కరువైనప్పటి కనీసం అటెండర్, గుమాస్తా లాంటి తక్కువ వేతనం, అర్హత కలిగిన ఉద్యోగాలు కూడా లభించడం లేదు. సాలీనా కొన్ని కోట్ల విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర బోర్డు పరీక్షల ద్వారా సర్టిఫికేట్లు పొందుతూ, అందులో 50 శాతం యువత ఉన్నత చదువులు చేయలేక ఉద్యోగ ఉపాధుల వేటలో వ్యర్థ జీవితాలు గడుపుతున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ అర్హత కలిగిన బి ఏడ్, డి ఏడ్ పట్టాలు పొందిన యువత ఉప్పటికీ అందులో కొద్ది శాతానికి కూడా ఉద్యోగాలు లభించడం లేదు, ఒకవేళ లభించినా కనీసం 10,000/- నెలసరి వేతనం కూడా కరువైంది. ఉన్న కొద్ది పాటి ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో ఆశ్రిత పక్షపాత రాజకీయ జోక్యం, అవినీతి రాక్షస క్రీడలో జ్ఞాన సంపన్న అర్హులకు ఈ ఉద్యోగాలు దొరకడం లేదు. ఈ విషయాన్ని ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో బయటపడ్డ ఉపాధ్యాయ ఉద్యోగాల ఎంపికలో వందల కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలిడం విచారకరం.

వైద్య, ఇంజనీరింగ్ పట్టభద్రులు:

2022లో సిబియస్‌సి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు 19.77 లక్షలు ఉన్నారు. దేశంలో ఉన్నత విద్య పొందిన యువత దాదాపు 37.4 మిలియన్లు ఉండగా, ప్రతి ఏట 1.5 లక్షలకు పైగా విద్యార్థులు యంబిబియస్ పట్టాలను పొందుతున్నారు. యంబిబియస్ పూర్తి చేసిన యువతలో కొద్ది మంది పీజీ కోర్సుల్లో, కొద్ది మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఎక్కువ మంది వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో తక్కువ వేతనానికి పని చేస్తున్నారు. ప్రతి ఏట 1.5 మిలియన్ల యువత ఇంజనీరింగ్ పూర్తి చేస్తుండగా అందులో దాదాపు 33 శాతం ఇంజనీర్లు నిరుద్యోగులుగా నీరస పడుతున్నారు. ఇటీవల ఓ అంతర్జాతీయ సంస్థ వివరాల ప్రకారం రానున్న రోజుల్లో యువ భారత్‌లో నిరుద్యోగ సంక్షోభం రానుందని కూడా హెచ్చరించింది.

నాణ్యమైన విద్య నల్లపూసైందా?!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బోర్డులు నాణ్యమైన విద్యను అందించడంలో విఫలం అవుతునే ఉన్నాయి. విద్యకు, ఉద్యోగాలకు సంబంధం లేకుండా పోయింది. విద్యలో నాణ్యత లోపంతో పాటు నైపుణ్యం కరువవడంతో నిరుద్యోగాలు కోట్లలో చేరుతున్నాయి. ఉద్యోగ సాధన, ఉద్యోగంలో నిలదొక్కుకునే సాంకేతిక నైపుణ్యాలు కరువై యువత నిరుత్సాహ సంద్రంలో ఊపిరాడకుండా మునిగి పోతున్నారు. అసంబద్ధ పారిశ్రామిక ప్రగతి, నిరంతర వలసలు ఉద్యోగాల కల్పనలో విఫలం అవుతున్నాయి. అనుభవ యువత కావాలని పరిశ్రమలు, ఉద్యోగం కల్పించని యెడల అనుభవం ఎలా వస్తుందని యువత వారి వారి వాదనలు చేస్తున్నారు. నిరుద్యోగ యువత నిరాశలో పడితే, దేశంలో సామాజిక అశాంతి విష మె?క్కలు మొలవడం ప్రారంభమవుతుంది.

యువభారతం నైపుణ్య నిధి కాలేదా?!

యువభారతంలో యువశక్తి నైపుణ్య నిధిగా మారితే పారిశ్రామిక రంగం దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతుందనేది వాస్తవం. మేధో వలసతో భారతీయ యువత విదేశాల్లో కూడా రాణించడం, స్థిరపడడం చూస్తున్నాం. 2030 నాటికి కనీసం 90 మిలియన్ల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వాలు పథక రచనలు చేయాల్సి ఉంటుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక మిలియన్ ఖాళీ ఉద్యోగాలను 2023 నాటికి నింపనుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపథ్ పథం ద్వారా యువతను అగ్నివీరులుగా రక్షణశాఖలో తీసుకోవాలనే నిర్ణయానికి కొంత వ్యతిరేకత కనిపించినా కొద్ది రోజుల్లోనే రికార్డు స్థాయిలో దరాఖాస్తులు చేసుకున్నారు. ప్రైవేట్ రంగంలో ఊబర్/ఓలా డ్రైవర్స్, జూమోటో/అమెజాన్/ఫ్లిప్‌కార్ట్ డెలివరీ వర్కర్స్ లాంటి ఈ-కామర్స్‌ల ద్వారా పలురకాల తక్కువ వేతన ఉద్యోగాలు కల్పించబడి గిగ్ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోస్తున్నాయి. నీతి ఆయోగ్ అంచనాల ప్రకారం 2029-30 నాటికి 23.5 మిలియన్ల గిగ్ వర్కర్స్ ఉద్యోగాలు పొందనున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు ఉద్యోగ ప్రకటనలు చేయడం జరిగినా భర్తీ ప్రక్రియ పూర్తి చేయడానికి కావలసిన సత్వర చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నాయి.

దేశ ఉత్పత్తిరంగం, మౌళిక వసతుల కల్పన, అవినీతి రహిత వ్యవస్థలు, విదేశీ నిధుల ఆకర్షణ, ఉన్న ఖాళీలను గుర్తించడం లాంటివని సత్వర అవసరంగా గుర్తించాలి. యువత అత్యధికంగా ఉన్న యువభారతం ప్రపంచ దేశాలకే దేదీప్యమాన దీపస్తంభం కావాలి, పట్టాలు కలిగిన యువశక్తికి పట్టాభిషేకం చేయాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులపై చర్య తీసుకోవాలి-గంగాధర సిద్దు ఎబివిపి.

మహబూబాబాద్, జులై 5:(నేటినిజం ప్రతినిధి): తొర్రూరు డివిజన్ పరిధిలో ఉన్న పలు ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా సీటింగ్ కెపాసిటీ కి మించి విద్యార్థులను పాఠశాలలకు తరలిస్తున్నారని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశలున్నాయని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధర సిద్దు అన్నారు. పలుప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్న బస్సుల ఫిట్ నెస్ లపై అనుమానాలున్నాయని రవాణా శాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో పాఠశాలల బస్సులను అడ్డుకుంటామని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నగర కార్యదర్శి శ్రీకాంత్., మహేష్,సాయి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

భారత నౌకాదళ సామర్థ్యం పెంచడానికి ఫ్రాన్స్ నుంచి 26 రాఫెల్ మెరైన్ విమానాల కొనుగోలు ప్రతిపాదనకు డీఏసీ ఆమోదం

న్యూఢిల్లీ, జులై 12:భారత రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఇవాళ జరిగిన 'రక్షణ రంగ కొనుగోళ్ల మండలి' (డీఏసీ) సమావేశంలో మూడు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. 26 రాఫెల్ మెరైన్ విమానాల కొనుగోలుకు 'యాక్సెప్టెన్స్ ఆఫ్ నెసిసిటీ'ని (ఏవోఎన్) డీఏసీ మంజూరు చేసింది. విమాన అనుబంధ పరికరాలు, ఆయుధాలు, సిమ్యులేటర్, విడిభాగాలు, పత్రాలు, సిబ్బంది శిక్షణ, లాజిస్టిక్ మద్దతు కూడా విమానాల కొనుగోలుతో కలిపి అనుమతి మంజూరు చేసింది. ఇలాంటి విమానాలను ఇతర దేశాలు కొన్నధర నహా సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, భారత్‌కు సరఫరా చేసే ధర, ఇతర కొనుగోలు నిబంధనలపై ఫ్రాన్స్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతారు. భారతదేశం రూపొందించిన పరికరాలను రాఫెల్ మెరైన్ విమానాల్లో ఏర్పాటు చేయడం, వివిధ వ్యవస్థల నిర్వహణ, మరమ్మతులు, కార్యకలాపాల (ఎంఆర్‌వో) కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వంటివి కూడా చర్చల ద్వారా ఒప్పంద పత్రాల్లో చేరుస్తారు.

మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మించే మూడు స్కార్పెన్ జలాంతర్గాముల సేకరణకు కూడా 'బయ్' (ఇండియన్) విభాగం కింద డీఏసీ అనుమతి మంజూరు చేసింది. ఎక్కువ శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన జలాంతర్గాములను సేకరించడం వల్ల భారత నౌకాదళ శక్తి, సామర్థ్యాలు పెరగడం మాత్రమే కాకుండా, దేశీయ రంగంలో ఎక్కువ ఉపాధి అవకాశాలను కూడా సృష్టించవచ్చు. జలాంతర్గాముల నిర్మాణంలో మరింత సామర్థ్యం, నైపుణ్యం పెంచుకోవడానికి ఎండీఎల్‌కు కూడా ఇది ఉపయోగపడుతుంది.

అన్ని విభాగాల్లో అవసరమైన స్వదేశీ పరిజ్ఞానాన్ని సాధించడానికి కావలసిన మూలధన సేకరణలకు మార్గదర్శకాలు రూపొందించే ప్రతిపాదనను కూడా డీఏసీ ఆమోదించింది. కీలక తయారీ సాంకేతికతల్లో 'స్వయంసమృద్ధి'ని సాధించడంలో ఇది సహాయపడుతుంది.

డిఎస్సి నోటిఫికేషన్ జారీచేయాలని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి

హైదరాబాద్ జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీచేయాలని, ఆూఅ నోటిఫికేషన్ గత 7 సంవత్సరాల నుండి భర్తీ చేయడం లేదు కాబట్టి వెనువెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి జరపడం జరిగింది. ఈ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ నిరుద్యోగ జాక్ ఛైర్మన్ నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. నిరుద్యోగులు ప్రభుత్వ శాఖలలో ఖాళీగా యున్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ ముట్టడిని ఉద్దేశించి ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలల్లో 24 వేల ఆూఅ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అలాగే ఎయిడెడ్ పాటశాలల్లో 4900 టీచర్ పోస్టులు, ఆదర్శ పాటశాలల్లో 2000, కస్తూర్బా పాటశాలల్లో 1500 టీచర్ పోస్టులుఖాళీగా ఉన్నవి. ఇవిగాక ప్రభుత్వ పాటశాలల్లో 4 వేల కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేల పి.ఇ.టి. పోస్టులు, 5 వేల ఆర్ట్, క్రాఫ్ట్ డ్రాయింగ్ పోస్టులు, 3 వేల లైబ్రేరియన్ పోస్టులు, 4 వేల జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 10 వేల అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నవి. ఇంత పెద్దఎత్తున ఖాళీగా ఉంటె భర్తీ చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్ అటు నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద కులాల పిల్లలు ూఅ/ూ/ఓఅ - కుటుంబాల పిల్లలు చదువు కొనే ప్రభుత్వ పాఠశాలలో టీచర్లను నియమించకుండా వీరి అభివృద్ధికి అడ్డు తగులుతున్నారు. 44 వేల టిచర్ పోస్టులు భర్తీ చేయకుండ ప్రభుత్వం విద్యావ్యవస్థ ను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వం పర్మి నెంట్ టిచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నాయి. పర్మనెంట్ టీచర్లను నియమించకుండా టెంపరరీ టీచర్లకు రకరకాల పేర్లతో నియమించి విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. పార్ట్ టైం టీచర్లు, గెస్ట్ టీచర్లు, ఆవర్లి బెసేడ్ టీచర్లు, విద్యా వాలంటరీలు, కాంట్రాక్టులు టీచర్లు అంటూ రకరకాల పేర్లతో సంవత్సరాల తరబడి తాత్కాలిక టీచర్లను నియమించి విద్యా వ్యవస్థను పాడు చేశారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. దేశాన్ని అగ్రదేశంగా రూపొందించే విద్యా వ్యవస్థను పాలకుల నిర్లక్షంతో భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే భావి భారత పౌరులకు చదువు చెప్పకపోతే వ్యవస్థ దేశం ఏలా అభివృద్ధి చెందుతుంధని అన్నారు. అసంతయ్య, రాజేందర్, నరసింహ గౌడ్, రామ కృష్ణ, , మోడి రాందేవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ బలగాల ఆహార అలవాట్లు మార్చి చిరుధాన్యాల వినియోగం ఎక్కువ చేసి, సురక్షితమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడానికి రక్షణ మంత్రిత్వ శాఖతో అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, జులై 13: సాయుధ బలగాల ఆహార అలవాట్లు మార్చి చిరుధాన్యాల వినియోగం ఎక్కువ చేసి, సురక్షితమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడానికి రక్షణ మంత్రిత్వ శాఖతో ఎఫ్ఎస్ఎస్ఎఐ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అవగాహన ఒప్పందంపై రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ సమక్షంలో 2023 జూలై 13న సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా 'రక్షణ కోసం ఆరోగ్యకర వంటకాలు' పుస్తకాన్ని శ్రీ రాజ్‌నాథ్ సింగ్,డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఆవిష్కరించారు. శ్రీ అన్న (చిరుధాన్యాలు) వాడకాన్ని ఎక్కువ చేసి, వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను పుస్తకంలో పొందుపరిచారు.

అవగాహన ఒప్పందంపై రక్షణ శాఖ తరఫున డైరెక్టర్ జనరల్ (సరఫరాలు, రవాణా) లెఫ్టినెంట్ జనరల్ ప్రీత్ మోహిందర సింగ్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) సీఈఓ శ్రీ జి కమల వర్ధనరావు సంతకాలు చేశారు. ఆహార వైవిధ్యం,చిరుధాన్యాలు ఉపయోగించి సిద్ధం చేసే ఆహార ఉత్పత్తుల పోషక ప్రయోజనాల గురించి సిబ్బందిలో అవగాహన కల్పించడం కోసం ఒప్పందం ద్వారా కృషి చేస్తారు. రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన మెస్, క్యాంటీన్లు, ఇతరఆహార సరఫరా కేంద్రాలలో చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రవేశపెటడానికి కూడా అవగాహన ఒప్పందం అవకాశం కల్పిస్తుంది.

ఆహార భద్రత,ప్రమాణాల చట్టం 2006 కింద పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా సాయుధ బలగాలకు ఆహారం తయారు చేస్తున్న చెఫ్, సరఫరాదారులు ఆహార భద్రత, పరిశుభ్రత అంశాలపై కూడా ఒప్పందంలో భాగంగా శిక్షణ అందిస్తారు. సాయుధ బలగాల సిబ్బంది ఆరోగ్య సంరక్షణ అంశానికి రక్షణ మంత్రిత్వ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతను ఒప్పందం తెలియజేస్తుంది. దేశ సేవలో ఉన్న సాయుధ బలగాల సిబ్బంది ఆరోగ్యం, దృఢత్వానికి ఈ చర్యలు సహకరిస్తాయి. ప్రజలు ముఖ్యంగా సాయుధ బలగాల కుటుంబాలు పౌష్టికాహారాన్ని తీసుకోవడానికి , ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు ఎంపిక చేసుకుని ఆహార భద్రత పొందేలా ఒప్పందం ద్వారా కృషి జరుగుతుంది. ' రక్షణ కోసం ఆరోగ్యకర వంటకాలు' పుస్తకాన్ని ఎఫ్ఎస్ఎస్ఎఐ రూపొందించింది. దీనిలో చిరుధాన్యాలు ఉపయోగించి తయారు చేసిన ఆహార పదార్థాల వివరాలు పొందుపరిచారు. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న క్యాంటీన్లు, ఫుడ్ అవుట్‌లెట్‌లకు పుస్తకం విలువైన సమాచారం అందిస్తుంది. విభిన్న వాతావరణ పరిస్థితులు, క్లిష్టమైన భూభాగాల్లో రక్షణ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. దీనికి వారు బలమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు విభిన్నమైన సమతుల్య ఆహారాన్ని అందిస్తాయి.

ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, డిఫెన్స్ సెక్రటరీ శ్రీ గిరిధర్ అరమానె, ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్, రక్షణ శాఖ, ఆరోగ్య శాఖ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఫ్రాన్స్ మరియు యుఎఇల సందర్శనకు ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 12:నేను నా మిత్రుడు, ఫ్రాన్స్ అధ్యక్షుడైన మాన్య శ్రీ ఇమేన్యుయెల్ మేక్రోన్ ఆహ్వానాన్ని అందుకొని జులై 13 వ మరియు జులై 14 వ తేదీ లలో ఫ్రాన్స్ కు ఆధికార సందర్శన నిమిత్తం బయలుదేరి వెళుతున్నాను.

ఈ యాత్ర విశిష్టమైంది ఎందుకు అంటే నేను అధ్యక్షుడు మాన్య శ్రీ ఇమేన్యుయెల్ మేక్రోన్ తో కలసి ఫ్రెంచ్ జాతీయ దినం.. అదే బాస్టీల్ డే వేడుకల లో గౌరవ అతిథి గా పాలుపంచుకోనున్నాను. బాస్టీల్ డే పరేడ్ లో భారతదేశాని కి చెందిన మూడు సేన ల దళాల జట్టు ఒకటి కూడా పాల్గొననుంది; కాగా భారతీయ వాయుసేన కు చెందిన ఒక విమానం ఈ సందర్భం లో ఫ్లయ్- పాస్ట్ ను ప్రదర్శించనుంది.

ఈ సంవత్సరం మన వ్యూహాత్మ భాగస్వామ్యం తాలూకు 25 వ వార్షికోత్సవం కూడా ను. ప్రగాఢ విశ్వాసం మరియు నిబద్ధత లతో పెనవేసుకొన్న మన ఇరు దేశాల మధ్య రక్షణ, అంతరిక్షం, పౌర ప్రయోజనాల కోసం పరమాణు శక్తి వినియోగం, బ్లూ ఇకానమి, వ్యాపారం, పెట్టుబడి, విద్య, సంస్కృతి మరియు ఉభయ దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాలు సహా విభిన్న రంగాల లో నన్నిహిత సహకారం కొనసాగుతున్నది. మనం ప్రాంతీయ అంశాలు మరియు ప్రపంచ అంశాల పై కలసి పని చేస్తున్నాం.

అధ్యక్షుడు మాన్య శ్రీ ఇమేన్యుయెల్ మేక్రోన్ తో సమావేశమవ్వాలని మరియు ఈ చిరకాలిక భాగస్వామ్యాన్ని, కాల పరీక్ష కు తట్టుకొని నిలచినటువంటి భాగస్వామ్యాన్ని రాబోయే 25 సంవత్సరాల పాటు కొనసాగించడం కోసం విస్తృత శ్రేణి చర్చల ను జరపాలని నేను ఉత్సాహపడుతున్నాను. 2022 వ సంవత్సరం లో నేను ఫ్రాన్స్ ను ఆధికారికం గా సందర్శించిన అనంతరం అధ్యక్షుడు మాన్య శ్రీ ఇమేన్యుయెల్ మేక్రోన్ తో భేటీ అయ్యే అవకాశాలు అనేకం దక్కాయి. మరి ఇటీవలే 2023 మే నెల లో జి-7 శిఖర సమ్మేళనం సందర్భం లో జాపాన్ లోని హిరోశిమా లో నేను ఆయన తో భేటీ అయ్యాను.

ఫ్రాన్స్ ప్రధాని ఎలిజాబెథ్ బోర్న్ గారు, సీనెట్ యొక్క అధ్యక్షుడు మాన్య శ్రీ జెరార్డ్ లార్చ్‌ల్ , నేషనల్ అసెంబ్లీ అధ్యక్షురాలు యేల్ బ్రాన్-పివే గారు సహా ఫ్రాన్స్ యొక్క నాయకత్వం తో మాటామంతీ జరపడానికి నేను ఉత్సుకత తో ఉన్నాను.

నా సందర్శన లో భాగం గా, చైతన్యం ఉట్టిపడే భారతదేశ ప్రవాసి సముదాయం, ఉభయ దేశాల కు చెందిన అగ్రగామి ముఖ్య కార్యనిర్వహణ అధికారులు (సిఇఒ స్) మరియు ఫ్రాన్స్ కు చెందిన ప్రసిద్ధ వ్యక్తుల తో భేటీ అయ్యే అవకాశం కు ప్రాప్తించనుంది. ఈ యాత్ర తో మన వ్యూహాత్మక భాగస్వామ్యాని కి ఒక క్రొత్త జోరు లభిస్తుందన్న విశ్వాసం నాలో ఉంది.

పేరిస్ నుండి నేను జులై 15 వ తేదీ నాడు ఒక ఆధికారిక సందర్శన నిమిత్తం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఇఎ) లోని అబూ ధాబీ కి వెళ్తాను. యుఎఇ అధ్యక్షుడు మరియు అబూ ధాబీ పాలకుడు, నా మిత్రుడు మాన్య శ్రీ శేఖ్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నాహ్ యాన్ తో సమావేశం కావడం కోసం నేను ఎదురుచూస్తున్నాను.

మన రెండు దేశాలు వ్యాపారం, పెట్టుబడులు, శక్తి, ఆహార సురక్ష, విజ్ఞాన శాస్త్రం ఉ సాంకేతిక విజ్ఞానం, విద్య, ఫిన్ టెక్ , రక్షణ, భ్రదత లతో పాటు ఉభయ పక్షాల ప్రజల మధ్య పటిష్టమైనటువంటి పరస్పర సంబంధాలు వంటి అనేక రంగాల లో సహకరించుకొంటున్నాయి. కిందటి సంవత్సరం లో అధ్యక్షుడు మాన్య శ్రీ శేఖ్ మొహమ్మద్ బిన్ జాయద్ మరియు నేను మన భాగస్వామ్యం యొక్క భవిష్యత్తు సంబంధి మార్గసూచి విషయం లో సమ్మతి ని వ్యక్తం చేశాం. మరి మన సంబంధాల ను మరింత గా విస్తృతం చేసుకోవడం ఎలా అనే విషయమై ఆయన తో చర్చించడాని కి నేను నిరీక్షిస్తున్నాను.

యుఎఇ ఈ సంవత్సరం చివరికల్లా కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ ఆఫ్ ది యుఎన్ఎఫ్ సిసిసి (సిఒపి-28) కి ఆతిథేయి గా వ్యవహరించనుంది. జలవాయు సంబంధి కార్యాచరణ ను వేగవంతం చేసే దిశ లో ప్రపంచ సహకారాన్ని బలోపేతం చేయడం అనే అంశం లో నా ఆలోచనల ను వెల్లడించబోతున్నాను. తద్వారా పేరిస్ ఒప్పందం యొక్క అమలు లో భాగం గా శక్తి అంశం లో మార్పు మరియు కార్యరూపం లోకి తీసుకువచ్చే ప్రక్రియ కు రంగం సిద్ధం కాగలదు.

నా యుఎఇ సందర్శన తో మన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం లో ఒక సరికొత్త అధ్యాయం ఆరంభం అవుతుందని నేను నమ్ముతున్నాను.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన..

నల్గొండ, జులై 13:రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నాడని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గా మోత్కుపల్లి జ్యోతిప్రవీన్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు అందుబాటులో ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు.

ముస్లిం వరల్డ్ లీగ్ సెక్రటరీ జనరల్ అధ్యక్షునికి రాష్ట్రపతి ఆహ్వానం

న్యూఢిల్లీ, జులై 13:ముస్లిం వరల్డ్ లీగ్ సెక్రటరీ జనరల్ డాక్టర్ మొహమ్మద్ బిన్ అబ్దుల్కరీమ్ అల్-ఇస్సా ఈ రోజు (జూలై 12, 2023) రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముని కలిశారు.

భారతదేశంలో తన మొదటి అధికారిక పర్యటన సందర్భంగా డాక్టర్ అల్ ఇస్సాను స్వాగతించిన రాష్ట్రపతి..సహన విలువలు, నియంత్రణ మరియు మతాల మధ్య సంభాషణలను ప్రోత్సహించడంలో ముస్లిం వరల్డ్ లీగ్ పాత్ర లక్ష్యాలను భారత దేశం అభినందిస్తోందని అన్నారు. భారతదేశం..బహుళ-సాంస్కృతిక, బహు భాషా, బహుళ జాతి మరియు బహుళ మత సమాజంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని జరుపుకుంటుందని ఆమె పేర్కొన్నారు. 20 కోట్లకుపైగా ఉన్న భారతీయ ముస్లిం సోదరులు మరియు సోదరీమణులు ప్రపంచంలోని ముస్లింలలో రెండవ అతిపెద్ద జనాభా కలిగిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దారని తెలిపారు.

సౌదీ అరేబియాతో సంబంధాలకు భారత్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్రపతి అన్నారు.రెండు దేశాలకు వాణిజ్యం మరియు ప్రజలతో ప్రజల సంబంధాలలో పాతుకుపోయిన స్నేహపూర్వక సంబంధాల సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. ప్రపంచంతో పంచుకోవడానికి మన రెండు దేశాలు విలువైన బోధనలను కలిగి ఉన్నాయని ఆమె తెలిపారు.

భారతదేశం మరియు సౌదీ అరేబియా రెండూ ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో ఖండిస్తున్నాయని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా 'జీరో టాలరెన్స్' కోసం పిలుపునిస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఉగ్రవాదం మరియు హింసాత్మక తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి సమగ్ర విధానం అవసరమని, ఇది మితవాద ఆలోచనలతో నిమగ్నమవ్వడం ద్వారానే సాధ్యమవుతుందని ఇద్దరు నేతలు అంగీకరించారు. తీవ్రవాదం, ఉగ్రవాదం మరియు హింసకు వ్యతిరేకంగా డాక్టర్ అల్ ఇస్సా స్టాండ్‌ను రాష్ట్రపతి ప్రశంసించారు. భారత్‌లో అతని పర్యటన ముస్లిం వరల్డ్ లీగ్ సహకారం కోసం మరిన్ని మార్గాలను అందిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

సంక్షేమంతో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు- ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, జులై 13:దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తుండడంతో ప్రతిపక్షాల నాయకులు పెద్ద ఎత్తున గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్ లో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరగా.. ఎమ్మెల్యే దాసరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బీసీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఇలాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్, బిజెపి లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని, పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

బిఆర్ఎస్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ పూదరి చంద్రశేఖర్, రంగంపల్లి మాజీ వార్డు సభ్యులు పెర్క కనకయ్య, మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ అజ్మత్, 9వ వార్డులో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన మామిడిశెట్టి తిరుపతి, ఎండి మహమ్మద్, మామిడిపల్లి కనకయ్య, పెరక రవి ,ఎండి యాకూబ్, ఎండి తాజ్, పెండుర్తి వెంకన్న, బొమ్మగోని అరవింద్, ఎండి ముబారక్, ఎండి అంకుష్, ఎండి హైదర్ అలీ, గడ్డం శంకర్, పెరిక లింగయ్య లతోపాటు శివ పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ యూత్ నాయకులు పొన్నాల మనోజ్, పొన్నాల యశ్వంత్, పొన్నాల అజయ్, పొన్నాల సజన్, పొన్నాల సాగర్, పొన్నాల అనిల్, గాజుల నగేష్, ఆసంపల్లి హరీష్, అరికెళ్ల ప్రశాంత్, బొంకురి వంశీ లతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు గులాబీ దండు లో చేరారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, కొలిపాక శ్రీనివాస్, గాదె మాధవి, సాబీర్ ఖాన్, పెంచాల రమ శ్రీధర్, పైడ పద్మ రవికుమార్, కొమిరిశెట్టి శ్రీకాంత్, ఖదీర్ ఖాన్, గొట్ట మహేష్, దేవనంది దేవరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గండు రంగయ్య, వైద శ్రీనివాస్, బంక అశోక్, కందుకూరి అనిల్, కుక్క కనకరాజు, వెన్నం రవీందర్, పల్లె మధు, కాశిపాక వాసు, ఎండి అస్గర్, ఉప్పు రమేష్, ఎండి రఉఫ్, జాకీర్ హుస్సేన్, గొట్టేముక్కుల శ్రీనివాస్, కుంభం సంతోష్, దేవనంది నవీన్, బొంకూరి అఖిల్, సముద్రాల రాజ్ కుమార్ గౌడ్, అడప సంతోష్, కుక్క మనోజ్ లతోపాటు సుల్తానాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్ట మహేష్, ఎండి రఫీక్, ఏకశిలా శ్రీనివాస్, వహీద్, రమాకాంత్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ గేమింగ్‌పై 28 శాతం ట్యాక్స్..

-క్యాన్సర్ ఔషధాలకు మినహాయింపు

-జీఎస్టీ కౌన్సిల్ 50వ సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ జూలై 13 (ఎక్సం ప్రెస్ న్యూస్);: జీఎస్టీ కౌన్సిల్ 50వ సమావేశంలో ఆన్‌లైన్ గేమింగ్ ముఖ విలువలో 28 శాతం ట్యాక్స్ విధింపునకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. హార్స్ రేసింగ్, క్యాసినోలకు ఇదే రేటు వర్తించనుంది. కాగా ఈ సమావేశంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు పాల్గొన్నారు. నైపుణ్యానికి సంబంధించిన గేమ్ అయినా, డబ్బుల పందెంతో ఆడే గేమ్ అయినా 28 శాతం జీఎస్టీ వర్తించేలా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు క్యాన్సర్ సంబంధిత ఔషధాలు, అరుదైన వ్యాధులకు మెడిషిన్లు, ప్రత్యేక వైద్య పరిస్థితుల్లో అవసరమయ్యే ఆహార ఉత్పత్తులను జీఎస్టీ నుంచి మినహాయింపునిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది.జీఎస్టీ భేటీ ముగిసిన అనంతరం కేంద్ర ఆర్థిక, కార్పొరేటు వ్యవహారాల శాఖల మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాకు వెల్లడించారు. కొన్ని ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గించగా.. మరికొన్నింటిని రెగ్యులర్ చేయనున్నట్టు వెల్లడించారు. వండని, వేగించని స్నాక్స్‌పై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి, ఫిష్ సోలుబుల్ పేస్ట్‌పై 18 శాతం నుంచి 5 శాతం, నూలుపై 12 శాతం నుంచి 5 శాతానికి, ఎల్‌డీ స్లాగ్‌పై 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించినట్టు నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

విశాఖ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా మారోజు శ్రీనివాస్

- అభినందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్

విశాఖపట్నం జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); విశాఖపట్నం కొత్త రోడ్డు జంక్షన్ లో ఉన్నటువంటి శ్రీ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు కొలువుదీరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథలుగా స్థానిక శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ పెద్ద ఎత్తున వైయస్సార్ సిపి నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ హాజరై ఈ అవకాశాన్ని విశాఖ నగర బులియన్ మర్చంట్ అధ్యక్షుడు విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన మారోజు శ్రీనివాసరావు కల్పించినందుకు శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ వేణుమాధవ్ అభినందనలు తెలిపారు అలాగే మిగతా ధర్మకర్తల మండలి సభ్యులకు కూడా నూతనంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం యొక్క అభివృద్ధి మరియు దైవ కార్యక్రమాలలో మీ కమిటీ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

స్పోర్ట్స్ అకాడమీలు పతకాలు పండిరచే ప్రాంగణాలు అవ్వాలి

-సాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

హైదరాబాద్ జూలై 13 (ఎక్స్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారి ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్ర క్రీడా సూచనలను అనుసరిస్తూ అకాడమీలు,

ప్రాధికార సంస్థ (సాట్స్) ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న క్రీడా అకాడమీలు స్పోర్ట్స్ స్కూళ్ల పనితీరు, మెరుగుదలకు నిరంతర పర్యవేక్షణ, పారదర్శక విధానాలతో ముందుకు వెళ్లాలని ఛైర్మన్ అధికారులను కోరారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడారంగ మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పరిస్థితులకు అనుగుణంగా అన్వయించుకోవాలని ఛైర్మన్ సూచించారు.సీఎం కేసీఆర్ స్ఫూర్తితో మూసధోరణి వీడి, నూతన దృక్పదాన్ని అవరుచుకుంటూ, అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా నూతన బోధన శిక్షణ విధానాలను అలవర్చుకోవాలని ఛైర్మన్ అకాడమీలు, స్పోర్ట్స్ స్కూళ్ల అధికారాలకు ఆదేశించారు.అకాడమీల స్పోర్ట్స్ స్కూళ్లలో క్రీడాకారులు ఎంపికకు వివిధ రంగ నిష్ణాతులు, అనుభవజ్ఞులచే 'సెలక్షన్ కమిటి' ఉండాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తం అయ్యింది. అకాడమీలు స్పోర్ట్స్ స్కూళ్ల విద్యార్థిని విద్యార్థులకు రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు నిర్వహించాలని ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని, డైట్ విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశించారు.అకాడమీలలో అవసరమైన క్రీడా సామాగ్రి అందుబాటులో ఉండాలని, శిక్షణ విషయంలో ఎటువంటి అలసత్వం ఉండరాదని, ఎక్కడైనా కోచ్‌ల కొరత, సామాగ్రి కొరత ఉంటే వెంటనే అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ప్రతి అకాడమి స్పోర్ట్స్ స్కూల్‌లో దీర్ఘకాలిక ' స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించుకొని నిరంతరంగా సమీక్షించుకోవాలని, ఆయా అకాడమిల్లో క్రీడాకారుల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్‌లు నిర్వహించాలని ఛైర్మన్ సూచించారు. రెండురోజుల సమావేశంలో వ్యక్తమైన వివిధ అభిప్రాయాలు చర్చకు వచ్చిన అంశాలన్ని క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు చేపడతామని ఛైర్మన్ ఆంజనేయ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటి ఓఎస్‌డి, ఐఏఎస్ దా? కె. లక్ష్మీ, డిప్యూటి డైరెక్టర్ చంద్రారెడ్డి, స్పోర్ట్స్ స్కూలు ప్రత్యేకాధికారి దా? హరికృష్ణ, ఛైర్మన్ ఓఎస్‌డి కె. నర్సయ్య, స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.కె. బోస్, అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్, వనపర్తి డివైఎస్ఓ టి. సుధీర్‌కుమార్ రెడ్డి, కరీంనగర్ డివైఎస్ఓ రాజవీరు, ఆదిలాబాద్ డివైఎస్ఓ వేంకటేశ్వర్‌రావు, వివిధ అకాడమిల స్పోర్ట్స్ స్కూళ్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం వాలంటీర్ల వద్ద ఉంది

-అమ్మాయిల అదృశ్యంపై వైసీపీ నేతలు ఎందుకు స్పందించడం లేదు

- అని మరోసారి వలంటీర్ వ్యవస్థపై పవన్ షాకింగ్ కామెంట్స్

అమరావతి జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తనకు ముఖ్యమంత్రి జగన్ అంటే కోపం లేదని, ప్రభుత్వ విధానాల పైనే ద్వేషమన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్ . 'ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం వాలంటీర్ల వద్ద ఉంది. అమ్మాయిల అదృశ్యంపై వైసీపీ నేతలు ఎందుకు స్పందించడం లేదు. విషయాన్ని పక్కదోవ పట్టించవద్దు. వాలంటీర్లు వ్యవస్థ చిన్న తొండగా మొదలై ఊనరవెల్లిగా మారిపోయింది. ప్రజలను నియంత్రించి, భయపెట్టే స్థాయికి వెళ్లిపోయింది. ఏ మనిషికైనా డబ్బు కంటే ఎదుట వ్యక్తిని లొంగదీసుకోవడంలో ఆనందం ఉంటుంది. జగన్ దీనిమీదే ఆడుతున్నాడు. పులికి రక్తం మరిగించాడు. అది మనల్ని చంపే వరకు ఆగదు. వాలంటీర్లు తిప్పి కొడితే 6 లక్షల మంది ఉంటారు. ప్రజలు దాదాపు 6 కోట్ల మంది ఉంటారు. బ్రిటీష్ వాడు 5 వేల మందితో మొదట మనదేశాన్ని ఆక్రమించడానికి వచ్చాడు. మన దేశపు ఏజెంట్లతోనే మనల్ని కంట్రోల్ చేశాడు. ఇప్పుడు 6 కోట్ల మందిని కంట్రోల్ చేయడానికి జగన్ లక్షల మంది వాలంటీర్లను ఉపయోగిస్తున్నాడు. దీనిని ఎదుర్కోవడానికి ప్రజలు విజ్ఞానవంతులు కావాలి. ఏం నష్టపోతున్నామో అర్థం చేసుకోవాలి. మనం చెబుతున్న కీలకమైన విషయాన్ని పక్కదారి పట్టించడానికి, ప్రజలకు అసలు విషయం అర్థం కాకుండా చేయడానికి అధికారపార్టీ ఆధ్వర్యంలో నాటకం మొదలైంది. డిబేట్‌ను పక్కదారి పట్టించడానికి వైసీపీ నాయకులు నన్ను వ్యక్తిగతంగా తిట్టినా మీరు పట్టించుకో వద్దు. వాళ్ల ట్రాప్ లో అసలు పడొద్దు. ఈ విషయాన్ని పూర్తిస్థాయిలో ప్రజ లకు అర్థం అయ్యేలా చెప్పాలి. ప్రజల వ్యక్తిగత సమాచారం ఎక్కడికి పోతు ందో తెలియజెప్పే బాధ్యత మనపై ఉంది' అని మరోసారి వలంటీర్ వ్యవస్థపై పవన్ షాకింగ్ కామెంట్స్ చేశారు.

గ్రామీణ జానపద కళలకుమళ్ళీ పెరుగుతున్న ఆదరణ

-బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్

జడ్చర్ల జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);శాస్త్ర, సాంకేతిక రంగాలలోఎంత పురోగతిసాధించినామనిషి మానసిక వేదనను,శారీరక అలసటను తీర్చుటలో వినోదం, సంగీతం ముఖ్య భూమికపోషిస్తాయని, బీసీసేన రాష్ట్రఅధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల మండలం బూరుగువల్లి గ్రామంలో యాదవసంఘం యువకులు డోలు వాయించడంలోశిక్షణ తీసుకుంటున్న కార్యక్రమానికి హాజరైన బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ గ్రామీణజానపద కళలకు ప్రాణం పోస్తున్నయువతను అభినందించారు. కొన్నివేల సంవత్సరాల క్రితమే భారతీయ గ్రామీణ ప్రాంతాలలో జానపద కళలు,డోలు, తపెట, తంబూరా, లాంటి సంగీత పరికరాలు ఆవిర్భవించాయని,న్యాయం, ధర్మం, సేవా గుణం,మానవుని క్రమబద్ధమైన జీవన విధానానికి జానపదకళ లేమూలాధారమని, జానపద కళలను గ్రామీణ ప్రజల జీవన విధానాన్ని వేరు చేయలేనంతగా కలిసి ఉంటాయని తెలిపారు.భారతీయుల జీవన విధానాన్ని ,కళలను ప్రపంచ దేశాలు కొనియాడు తున్నాయని, ఎన్ని అవంతరాలు ఎదురైన, నేటికీ గ్రామీణ సంస్కృతి చెక్కుచెదరలేదని గ్రామీణ కళలను ప్రదర్శిస్తున్న యువతకు ప్రభుత్వం అండగా నిలిచి ప్రోత్సహించాలని అప్పుడే మరుగున పడ్డ మరిన్ని ప్రాచీన కలలు వెలుగులోకి వస్తాయనిఅన్నారు, ఈ కార్యక్రమం లో, శ్రీనివాసులు, గోరంట్ల పరమేష్యాదవ్, బైకని కృష్ణయాదవ్ వెండి వూరి వెంకటేష్ యాదవ్,మెడిపూరి మహేష్, గోరంట్ల చిరంజీవి యాదవ్,గోరంట్ల ఉదయ్ ,గోరంట్ల సంజయ్ యాదవ్,సిద్దు,రవి, తదితరులు పాల్గొన్నారు.

గురునానక్, శ్రీనిధి వర్సిటీల్లోని విద్యార్థుల సర్దుబాటుకు విద్యాశాఖ అనుమతి

-మార్గదర్శకాలు జారీ

హైదరాబాద్, జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గుర్తింపు పొందని గురునానక్, శ్రీనిధి వర్సిటీల్లోని విద్యార్థుల సర్దుబాటుకు విద్యాశాఖ అనుమతి ఇచ్చింది. నలుగురు ఉన్నతాధికారుల కమిటీ సిఫారసుల మేరకు విద్యార్థులను సర్దుబాటు చేయాలని సూచించింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఇటీవలే మెమో జారీ చేశారు. ఈ విద్యాసంవత్సరం విద్యార్థులు నష్టపోకుండా, వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సర్దుబాటుపై పలు మార్గదర్శకాలను విడుదల చేశారు. ఈ రెండు వర్సిటీల్లోని విద్యార్థుల సర్దుబాటుకై జేఎన్టీయూ వీసీ కట్టా నర్సింహారెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్‌ఛైర్మన్లు వీ వెంకటరమణ, ఎస్కే మహమూద్, ఓయూ వీసీ డీ రవీందర్‌ల నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.శ్రీనిధి వర్సిటీలోని విద్యార్థులను అదే విద్యాసంస్థ నడుపుతున్న శ్రీనిధి ఇంజినీరింగ్ కాలేజీలో, గురునానక్ వర్సిటీలోని ఇంజినీరింగ్, ఎంబీఏ విద్యార్థులను అదే విద్యాసంస్థ నడుపుతున్న కాలేజీల్లో సర్దుబాటు చేయాలని ఈ కమిటీ ప్రతిపాదించింది. ఇక ఎంసీఏలో సగం విద్యార్థులకు ఓయూకు, మరో సగం జేఎన్టీయూకు, బీసీఏ విద్యార్థులను ఓయూలో సర్దుబాటు చేయాలని సూచించింది. ఇక బీఎస్సీ, బీపీటీ, బీకాం, బీబీఏ, వంటి కోర్సుల్లోని విద్యార్థులను మల్లారెడ్డి, అనురాగ్ వర్సిటీలకు బదలాయించాలని కమిటీ సూచించింది. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వ యథాతథంగా ఆమోదిస్తూ ఉత్తర్వులిచ్చింది. దీంతో ఈ రెండు వర్సిటీల విద్యార్థులకు ఉపశమనం కలగనున్నది.

మార్గదర్శకాలిలా..

సర్దుబాటులో భాగంగా విద్యార్థులు చెల్లించిన ఫీజులను గురునానక్, శ్రీనిధి విద్యాసంస్థలు ఆయా కాలేజీలకు బదలాయించాలి.

విద్యార్థులను చేర్చుకున్న కాలేజీలు ఆయా విద్యార్థుల నుంచి ఎట్టి పరిస్థితుల్లో అదనపు ఫీజులను వసూలు చేయరాదు.గురునానక్‌కు ఖరారుచేసిన ఫీజునే కోర్సు పూర్తయ్యే వరకు తీసుకోవాలి. అంటే రాబోయే మూడేండ్లలో ఒకే ఫీజు విధానం అమలవుతుంది

వైభవంగా అలిపిరి మెట్ల వద్ద మెట్లోత్సవం ప్రారంభం

తిరుపతి జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కలియుగ శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి మహానీయులు పయనించిన బాటలో తిరుమలకు చేరుకుంటే మోక్షం లభిస్తుందన్న నమ్మకంతో తిరుపతి అలిపిరి మెట్ల వద్ద నిర్వహించే మెట్లోత్సవాన్ని బుధవారం వైభవంగా ప్రారంభించారు. దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్వంలో ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, శ్రీనివాసులు కలిసి మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పూర్వం పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, కృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టీటీడీ మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు.ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమ ప్రాంతాలకు వెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణ ఇస్తారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి 3,500 మందికిపైగా భజనమండళ్ల సభ్యులు భజనలు చేసుకుంటూ తిరుమలకు చేరుకున్నారు.

దేశంలో ఉచిత విద్యుత్ అంటేనే కాంగ్రెస్ పార్టీ ఘనత

- 2004 సంవత్సరంలో రైతులకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ ఇచ్చారు

తిరుపతి జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. దేశంలో ఉచిత విద్యుత్ అంటేనే కాంగ్రెస్ పార్టీ గుర్తుస్తోందన్నారు. ఉచిత విద్యుత్ అంశం బయటకు వచ్చినప్పుడు దానిపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉచిత విద్యుత్‌పై దేశంలో ఎవరు కూడా సాహసం చేయలేదని, అలాంటిది వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2004 సంవత్సరంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారన్నారు. ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులూ లేకుండా పాదయాత్ర పూర్తి చేశానని భట్టి విక్రమార్క్ చెప్పారు.

రూ. 50 కోట్లతో జోగులాంబ ఆలయం అభివృద్ధి : మంత్రి శ్రీనివాస్ గౌడ్

జోగులాంబ గద్వాల జూలై 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : అలంపూర్‌లోని చారిత్రాత్మక జోగులాంబ ఆలయాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు.

ఆలయం వద్ద జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు.భక్తుల సౌకర్యార్థం టూరిజం డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఫుడ్ కోర్టులు, అన్నదానం సత్రాలు, టాయిలెట్ బ్లాక్స్, బంకెట్ హాల్, క్యాంటీన్, 21 గెస్ట్ రూమ్స్, ఆలయంలో విద్యుద్దీపాలంకరణ పనులను చేపట్టారు. రూ. 50 కోట్లతో ఈ మౌలిక సదుపాయాలను చేపట్టినట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

సాహితీ కిరణం ఆవిష్కరణము

సాహితీకిరణం సౌజన్యంతో కొసరాజు ఆర్తి & జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్

'అనాథ బాలల అవస్థలు' అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి కవితలపోటీ

విజేతలకు బహుమతి ప్రదానోత్సవం, కవిసమ్మేళనం

ముఖ్యఅతిథి : ఆచార్య కొలకలూరి ఇనాక్
పూర్వ ఉపాధ్యక్షులు,శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు
సంపాదకులు-వేలినిజం

గౌరవ అతిథి : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
గౌరవ సంపాదకులు-సాహితీకిరణం

విశిష్ట అతిథి : డా॥వై.రామకృష్ణారావు
ప్రముఖ సాహితీవేత్త

సభాప్రారంభకులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు
సంపాదకులు-సాహితీకిరణం

కవిసమ్మేళనం నిర్వహణ : శ్రీ రమణవెలమకన్ని
కవి, విమర్శకులు

కవితల పోటీ విజేతలు

ప్రథమ బహుమతి: రూ॥3000/-:రూ॥మల్లిపురి రవిచంద్ర-హైదరాబాద్
ద్వితీయ బహుమతి: రూ॥2000/-:మామిడిశెట్టి శ్రీనివాసరావు-దొడ్డిపట్ల
8 సమాన బహుమతులు రూ॥1000/- చొప్పున
1) డా॥తోట్కూర ఫణిజ-న్యూఢిల్లీ.
2) మంత్రవాది మహేశ్వర్-హైదరాబాద్.
3) బోయిన భాస్కర్-సికింద్రాబాద్.
4) అప్పారు శ్రీధర్‌బాబు-నెల్లూరు.
5) పంతంగి శ్రీనివాసరావు-హైదరాబాద్.
6) పాత్రుని సీతారామరాజు-కాకినాడ.
7) పచ్చా పెంచలయ్య-నెల్లూరు.
8) బి.కళాగోపాల్-నిజామాబాద్

కవి సమ్మేళనంలో పాల్గొను కవులు, కవయిత్రులు

శ్రీ మౌనశ్రీమల్లిక్, డా॥పి.లలితవాణి,
శ్రీ యస్వీ. రఘువీర్ ప్రతాప్ శ్రీమతి శిష్టా మాధవి
డా॥బెల్లి విద్యాధరరావు శ్రీమతి కె.సుబ్బాలయక్ష్మి
శ్రీ గజవెల్లి శ్రీమతి యం.అలివేణి.
శ్రీ వి.యస్.వి.ప్రసాద్ శ్రీమతి యం.అరుణకుమారి
శ్రీ యం.బాలగంగాధరయ్య శ్రీమతి ప్రభల సత్యవతి,
శ్రీ పసిక్విజు అంజన్‌కుమార్ శ్రీమతి పింగళి చంద్రిక
శ్రీ పి.శ్రీధర్

తేది: జూలై 15,2023న శనివారం సా॥5.00 గం॥లకు
వేదిక: కొసరాజు ఆర్తి&జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, ఇం.నెం.1-1-9/1, మోహన్‌నగర్ కాలని కొత్తపేట, హైదరాబాద్-35 యందు జరుపబడుతుంది.

కొసరాజు ఆర్తి జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్
శ్రీమతి కొసరాజు పద్మజ్యోతి
వ్యవస్థాపక అధ్యక్షులు

సాహితీకిరణం
శ్రీమతి పాత్తూరి జయలక్ష్మి
మేనేజర్
లయన్ వి.వి.రాఘవరెడ్డి
సలహాదారులు

ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం :టీటీడీ ఈవో

తిరుపతి జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, ఇతర వైదిక అంశాలకు సంబంధించి సందేహాలపై ఆధార సహితంగా నివృత్తి చేయగలిగే స్థాయికి వేద విశ్వవిద్యాలయం చేరుకోవాలని టీటీడీ ఈవోఎవిధర్మారెడ్డి పిలుపునిచ్చారు. వేద విద్య, వేద విజ్ఞానం ఆధునిక సమాజానికి అత్యవసరమైన నేటి పరిస్థితుల్లో విశ్వవిద్యాలయం ప్రపంచ చిత్రపటంపై ప్రత్యేక స్థానం సాధించుకోవాలని సూచించారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం 18వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈవో మాట్లాడుతూ వేద విద్యను విశ్వవ్యాప్తం చేసి సమాజం ధర్మబద్ధంగా నడవాలనే ఉద్దేశంతో టీటీడీ వేద విశ్వ విద్యాలయం ప్రారంభించిందన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుపాపి మంచి వైపు నడిపించే గురుతర బాధ్యతను వేద విద్యార్థులు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు వేద విజ్ఞానాన్ని నూతన మార్గంలో ప్రపంచానికి అందించేలా కృషి చేయాలన్నారు. తాళపత్ర గ్రంథాల్లోని విజ్ఞానాన్ని వెలుగులోకి తెచ్చి ప్రపంచానికి అందించేందుకు కృషి చేయాలని కర్తవ్య బోధ చేశారు. జన్మ, మృత్యు రహస్యాలు, మానవ శరీరాన్ని నడిపించే శక్తికి సంబంధించిన విజ్ఞానం పై ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి నిర్దిష్ట పరిశోధనలు చేసి ప్రపంచం శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైపు చూసేలా పని చేయాలన్నారు. యోగ, క్రియ, ధ్యానం నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన చెప్పారు. ప్రపంచం సంపాదించడం, కూడబెట్టకోవడం అనే అంశాలపైనే ప్రయాణం చేస్తున్న పరిస్థితుల్లో మానవులకు ఆరోగ్యం, శాంతి, ఉపశమనం కల్పించే కేంద్రంగా విశ్వవిద్యాలయం తయారు కావాలన్నారు. జేఈవో సదా భార్గవి, ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం పాల్గొన్నారు.

హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్

-వన సంరక్షణే మన సంరక్షణ

-మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

సంగారెడ్డి, జూలై 13 (నేటినిజం ప్రతినిధి): ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ మరియు టి. ఉష విశ్వనాథ్ ఎస్పీ పాల్గొని మొక్కలు నాటిడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మానవ జాతి మనుగడకు మొక్కలే జీవనాధారం అని, అలాంటి మొక్కలను నాటి, భవిష్యత్ తరాల వారికి స్వచ్ఛమైన గాలిని అందించాలని, అందుకోసం మన వంతు బాధ్యతగా ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఫలితంగా అక్కడ ఉండే వారి యొక్క ఆలోచన విధానం కూడా మారుతుందని అన్నారు. భూమి మీద పశుపక్షాదుల నివాసం చెట్లేనని, మానవుని నిత్య జీవితంలో చెట్ల పాత్ర ఎంతో ఉందన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా 286 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పి రవీంద్రారెడ్డి, డీ.సీ.ఆర్.బి. డిఎస్పీ. బాలాజీ, ఎ.అర్ డిఎస్పీ జనార్దన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, అర్.ఐలు సంగారెడ్డి సబ్-డివిజన్ సి.ఐ లు, ఎస్.ఐ లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత నేవీ అధికారులతో ఆర్ఐ స్వర్ణలత గ్యాంగ్ ఒప్పందం

విశాఖపట్నం జూలై 13(ఎక్స్ ప్రెస్ న్యూస్);నోట్ల మార్పిడి పేరుతో విశ్రాంత నేవీ అధికారులను బెదిరించి రిజర్వు ఇన్స్పెక్టర్ బి.స్వర్ణలత గ్యాంగ్ దోపిడికి పాల్పడిన కేసులో పోలీసులు కోర్టుకు అందజేసిన రిమాండ్ రిపోర్టులో ఆశ్చర్యకరమైన విషయాలు ఉన్నాయి. రూ.90 లక్షలు విలువ చేసే రూ.500 నోట్లను ఇస్తే రూ.కోటి విలువ చేసే రూ.రెండు వేల నోట్లను ఇచ్చేందుకు విశ్రాంత నేవీ అధికారులతో ఆర్ఐ స్వర్ణలత గ్యాంగ్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు నగర పోలీస్ కమిషనర్ సీఎం త్రివిక్రమవర్మ స్వయంగా విలేకరుల సమావేశంలో వివరించారు.రియల్ ఎస్టేట్ ఏజెంట్ అయిన విజ్ఞన సూరిబాబు, హోంగార్డు వంటకు శ్రీనివాసరావు, ఆర్ఐ కారు డ్రైవర్గా పనిచేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ మహంతి హేమసుందరరావు అలియాస్ మెహర్, ఆర్ఐ స్వర్ణలత కలిసి నేవీ విశ్రాంత అధికారులను బెదిరించి తీసుకున్న రూ.12.1 లక్షలను వారి నుంచి రికవరీ చేసినట్టు సీపీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే నోట్ల మార్పిడికి విశ్రాంత నేవీ అధికారులు ఎంత మొత్తం తీసుకువచ్చారు?, ఆర్ఐ స్వర్ణలత గ్యాంగ్ రూ.రెండు వేల నోట్లను తీసుకువెళ్లారా?, లేదా? అనే విషయం ప్రస్తావన లేకుండా ఆయన విలేకరుల సమావేశం ముగించారు. దాంతో ఈ వ్యవహారంపై అనేక కథనాలు వెలువడ్డాయి. ఆర్ఐ స్వర్ణలత గ్యాంగ్ రూ.కోటి విలువైన రూ.రెండు వేల నోట్లను తీసుకువెళ్లారని, విశ్రాంత నేవీ అధికారులు రూ.90 లక్షలు విలువైన రూ.500 నోట్లు తెచ్చారని ప్రచారం జరిగింది.నోట్ల మార్పిడికి రూ.90 లక్షల విలువ చేసే రూ.500 నోట్లు తీసుకువచ్చిన విశ్రాంత నేవీ అధికారులను ఆర్ఐ స్వర్ణలత రాత్రి పెట్రోలింగ్ పేరుతో అక్కడకు చేరుకుని అంత మొత్తం ఎలా వచ్చిందని, దానికి లెక్కలు చూపించాలని లేకపోతే టాస్క్ఫోర్స్కు అప్పగించి కేసు నమోదు చేయిస్తానని బెదిరించి రూ.12.1 లక్షలు గుంజేసి, మిగిలిన మొత్తాన్ని వారికి వెనక్కి ఇచ్చి పంపినట్టు మరో కథనం ఉంది. ఏదేమైనా ఆర్ఐ స్వర్ణలతను కేసు నుంచి తప్పించాలని ఉన్నత స్థాయిలో ఒత్తిళ్లు రావడంతో పోలీసులు కేసు తీవ్రతను తగ్గించేందుకు వీలుగా లావాదేవీల సమయంలో ఉన్న మొత్తాన్ని తగ్గించి చూపించినట్టు ఆరోపణలు వినిపించాయి. ఈ కేసులో పోలీసులు ఈ నెల ఏడున కోర్టుకు అందజేసిన రిమాండ్ రిపోర్టు బయటకు వచ్చింది. కేసు తీవ్రత తగ్గించేందుకు యత్నించారనే ఆరోపణలకు ఆ రిపోర్టు బలాన్ని చేకూర్చింది.నోట్ల మార్పిడి కోసం విశ్రాంత నేవీ అధికారులు తీసుకువెళ్లిందే రూ.12 లక్షలు విలువ చేసే రూ.500 నోట్లు అని, ఆ మొత్తాన్నే స్వర్ణలత గ్యాంగ్ బెదిరించి తీసుకుందని, ఆర్ఐ స్వర్ణలత, సూరిబాబు రూ.ఐదేసి లక్షలు చొప్పున, హోంగార్డు శ్రీనివాసరావు రూ.రెండు లక్షలు వాటాలుగా పంచేసుకోగా, ఏఆర్ కానిస్టేబుల్ హేమసుందర్కు వాటా దక్కకపోవడంతో నేవీ విశ్రాంత అధికారి కొల్లి శ్రీను తన ఫోన్ పే ద్వారా రూ.పది వేలు అతడికి పంపించినట్టు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. రూ.12 లక్షలు నగదు మాత్రమే పోలీసులకు దొరికినట్టయితే, అది కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద వచ్చిన మొత్తం అయినప్పుడు పోలీసులకు ముగ్గురు నేవీ విశ్రాంత అధికారులు ఎందుకు భయపడ్డారు?...అనే ప్రశ్నకు సమాధానం లభించడం లేదు. కేవలం ఆర్ఐ స్వర్ణలతను తీవ్రమైన శిక్ష నుంచి తప్పించేందుకే పోలీసులు నగదు మొత్తాన్ని బాగా తగ్గించి చూపించారని పేర్కొంటున్నారు. అసలు నోట్ల మార్పిడికి రూ.కోటి విలువ చేసే రూ.రెండు వేల నోట్లు తీసుకువెళ్లారా? లేదా?...తీసుకువెళితే అవి ఎవరివి?...అనే అంశాల ప్రస్తావన రిమాండ్ రిపోర్టులో లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అందరి కృషి వల్లే హరితహారం విజయవంతమవుతోంది

-రోడ్డుకు ఇరువైపులా మొక్కలతో పచ్చనిహారం పరిచినట్లు ఉండటం సంతోషకరం

-హరితహారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఓఎస్డీ ప్రియాంక వర్గీస్

మెదక్, జులై 13:(నేటినిజం ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరి కృషి వల్లే హరితహారం కార్యక్రమం విజయమవుతోందని అదే స్ఫూర్తితో మరింత పచ్చదనం పరిఢవిల్లేలా రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి అందంగా కనిపించేలా చూడాలని ఈ విషయంలో అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది మరింత కృషి చేస్తే సాధ్యమవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో హరితహారంపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ... దశాబ్ది సంపద వనాల్లో నాటే మొక్కలు పెద్దవిగా ఉండేలా చూడాలని ఈ విషయంపై వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు చెట్ల కింద ఉండటం తాను గమనించానని అన్నారు. దీంతో పాటు హైదరాబాద్ నుంచి చేగుంట వచ్చే మార్గంలో ట్రీ గార్డులు ఏర్పాటు చేయలేదని... వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు పడిపోయి ఉన్న ట్రీ గార్డుల స్థానంలో కొత్తవి పెట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్కు సూచించారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీవోలు ప్రత్యేక సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు చేయాలని ఆదేశించారు. అలాగే చేగుంట మెదక్ మార్గంలో తాను వచ్చే సమయంలో మొక్కలను చూస్తే ఎంతో ఆనందం కలిగిందని... రోడ్డుకు ఇరువైపులా మొక్కలు, చెట్లు ఉండటం వల్ల అందంగా, ఆహ్లాదంగా అనిపించందని ప్రియాంక వర్గీస్ వివరించారు. అందరి కృషి వల్లే ఇదంతా సాధ్యమైందని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్లు పూర్తి చేయాలని ఈ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ప్రస్తుతం ఆయా మండలాల్లో వర్షా కాలంలో మొక్కలు నాటాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులకు వివరించారు. ప్రస్తుతం మొక్కలు నాటడం వల్ల వేసవి కాలం వరకు మొక్కలు పెరిగి పెద్దవవుతాయని అందుకు అవసరమైన ప్రదేశాల్లో తప్పకుండా మొక్కలు నాటాలని అన్నారు. అలాగే జిల్లాలోని అన్ని మండలాల్లో మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ ఆయా మండలాల అధికారులకు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్డీవో శ్రీనివాస్, అటవీ శాఖ అధికారి రవిప్రసాద్, జిల్లా స్థాయి అధికారులు, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కేంద్రంలో నూతన కలెక్టర్ కలెక్టర్ను సందర్శించిన ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ కలెక్టరేట్ ఆవరణలో ఎలాంటి మొక్కలు నాటాలనే వివరాలను అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్తో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

అటల్ వయో అభ్యుదయ్ యోజన వృద్ధులను శక్తివంతం చేస్తుంది

న్యూఢిల్లీ, జులై 13:సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ తన పౌరులందరికీ సమగ్రమైన మరియు సమానమైన సమాజాన్ని సృష్టించే దిశగా కృషి చేస్తోంది. గత తొమ్మిదేళ్లుగా స్కాలర్షిప్ల ద్వారా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతుల విద్యార్థులతో సహా సమాజంలోని అట్టడుగు వర్గాలకు సాధికారత కల్పించే లక్ష్యంతో మంత్రిత్వ శాఖ అనేక పథకాలు మరియు కార్యక్రమాలను ప్రారంభించింది. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన అటల్ వయో అభ్యుదయ్ యోజన (ఎవివైఏవై) భారతదేశంలోని సీనియర్ సిటిజన్లకు సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన ఒక సమగ్ర కార్యక్రమం. ఈ పథకం వృద్ధులు సమాజానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తిస్తుంది మరియు వారి శ్రేయస్సు మరియు సామాజిక చేరికను నిర్ధారించడానికి ప్రయత్నిస్తుంది. వృద్ధులు సమాజానికి చేస్తున్న అమూల్యమైన సేవలను గుర్తించడం ద్వారా, వారి సాధికారత మరియు ఉద్ధరణ, జీవితంలోని అన్ని అంశాలలో వారి చురుకైన భాగస్వామ్యం మరియు చేరికను నిర్ధారించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం నోడల్ డిపార్ట్మెంట్గా వివిధ కార్యక్రమాలు మరియు పథకాలను అమలు చేస్తోంది. సీనియర్ సిటిజన్ కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్ఏపిఎన్ఆర్సి) పునరుద్ధరించబడింది. అటల్ వయోఅభ్యుదయ్ యోజన (ఎవివైఏవై)గా పేరు మార్చబడింది మరియు ఏప్రిల్ 2021లో ఉపసంహరించబడింది.

అటల్ వయో అభ్యుదయ్ యోజన (ఎవివైఏవై) పథకం కింద సీనియర్ సిటిజన్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ (ఐపిఎన్ఆర్సి) వృద్ధుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి సీనియర్ సిటిజన్ హోమ్లు/నిరంతర సంరక్షణ గృహాల నిర్వహణ మరియు నిర్వహణ కోసం అర్హత కలిగిన సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తుంది. అలాగే ప్రాథమిక సౌకర్యాలు, వినోద అవకాశాలను అందించడం మరియు ఉత్పాదక మరియు క్రియాశీల వృద్ధాప్యాన్ని ప్రోత్సహించడం ద్వారా ముఖ్యంగా నిరుపేద సీనియర్ సిటిజన్లకు ఆసరా అందిస్తుంది.

వివిధ కార్యకలాపాల ద్వారా ఐపిఎన్ఆర్సి కింద సాధించిన విజయాలు ప్రస్తుతం 552 సీనియర్ సిటిజన్ హోమ్లు, 14 కంటిన్యూయస్ కేర్ హోమ్లు, 19 మొబైల్ మెడికేర్ యూనిట్లు మరియు 5 ఫిజియోథెరపీ క్లినిక్లు దేశవ్యాప్తంగా వివిధ ఎన్జిఓల ద్వారా నిర్వహించబడుతున్నాయి. దాదాపు 1.5 లక్షల మంది లబ్ధిదారులు సీనియర్ సిటిజన్ ఇళ్లలో ఉంటున్నారు. దేశవ్యాప్తంగా 361 జిల్లాలు కవర్ చేయబడ్డాయి. గత 3 ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం రూ. 288.08 కోట్ల గ్రాంట్లు విడుదలయ్యాయి మరియు లబ్ధిదారుల సంఖ్య 363570గా ఉంది.

ఎవివైఏవై స్కీమ్ క్రింద ఉన్న మరొక భాగం రాష్ట్రీయ వయోశ్రీ యోజన (ఆర్వివై). ఈ కార్యక్రమం కింద వయస్సు సంబంధిత వైకల్యం / బలహీనతతో బాధపడుతున్న అర్హతగల సీనియర్ సిటిజన్లకు వారి శారీరక విధుల్లో దాదాపు సాధారణ స్థితికి చేరుకోవడానికి, వైకల్యం / బలహీనతను అధిగమించడానికి సహాయక జీవన పరికరాలు అందించబడతాయి. తక్కువ దృష్టి, వినికిడి లోపం, దంతాల నష్టం మరియు లోకో మోటార్ వైకల్యాలు వంటివి ఇందులో ఉన్నాయి.'దారిద్ర్య రేఖకు దిగువన' (బిపిఎల్) వర్గానికి చెందినవారు లేదా అతను/ఆమెకు రూ.నెలకు 15,000 (రూపాయలు పదిహేను వేలు) లోపు ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులు.

వివిధ అమలు ఏజెన్సీల ద్వారా రాష్ట్రీయ వయోశ్రీ యోజన (ఆర్వివై) కింద సాధించిన విజయాలు ఏమిటంటే ఇప్పటి వరకు మొత్తం 269 శిబిరాలు నిర్వహించబడ్డాయి మరియు ఈ శిబిరం యొక్క లబ్ధిదారుల సంఖ్య 4 లక్షలకు పైగా ఉంది. ఈ పథకం కింద మొత్తం గత 3 ఆర్థిక సంవత్సరాల్లో రూ.140.34 కోట్లు విడుదల చేయబడ్డాయి మరియు మొత్తం 848841 పరికరాలను 130 శిబిరాల్లో 157514 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

సీనియర్ సిటిజన్ల కోసం ఎల్డర్లైన్ అనే జాతీయ హెల్ప్లైన్ నంబర్ ఉంది. సీనియర్ సిటిజన్ల జీవన నాణ్యతను మెరుగుపరచడంతో పాటు ఆపద సమయాల్లో వారికి ఉచిత సమాచారం, మార్గదర్శకత్వం, భావోద్వేగ మద్దతు మరియు ఫీల్డ్ జోక్యాన్ని అందించడానికి 1 అక్టోబర్ 2021న టోల్-ఫ్రీ నంబర్ 14567 ప్రారంభించబడింది. ఎల్డర్లైన్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పని చేస్తుంది. వారంలో మొత్తం 7 రోజులు 31 రాష్ట్రాలు/యుటిలలో యాక్టివ్గా ఉంటుంది. ఎల్డర్లైన్ పథకంపై గత 3 ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం రూ. 82.68 కోట్లు వెచ్చించబడ్డాయి.

సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ప్రారంభించిన అటల్ వయో అభ్యుదయ్ యోజన భారతదేశంలోని సీనియర్ సిటిజన్ల సంక్షేమం మరియు సాధికారత కోసం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. వారి ఆర్థిక, ఆరోగ్య సంరక్షణ మరియు సామాజిక అవసరాలను తీర్చడం ద్వారా, వృద్ధులను శక్తివంతం చేయడం, వారి చురుకైన భాగస్వామ్యాన్ని మరియు సమాజంలో చేరికను నిర్ధారించడం ఈ పథకం లక్ష్యం. ఈ చొరవ ద్వారా సీనియర్ సిటిజన్లు దేశానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తిస్తూ వారు గౌరవంగామరియు పరిపూర్ణంగా జీవించగలిగే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

వలంటీర్లపై వ్యాఖ్యలు నేపథ్యంలో పవన్ కల్యాణ్పై కేసు నమోదు

విజయవాడ జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఏలూరు వారాహి యాత్రలో వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నేపథ్యంలో ఆయనపై కేసు నమోదు అయ్యింది. పవన్ కళ్యాణ్పై నిన్న విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. విజయవాడ 228 సచివాలయంలో పనిచేస్తున్న అయోధ్య నగర్కు చెందిన దిగమంటి సురేష్ బాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు

. 405/ 2023 కింద ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. పవన్ కల్యాణ్ పై సెక్షన్ 153, 153ం, 505(2) ఎఖఅ సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది.సెక్షన్ 153 ప్రకారం పవన్ మాటల మూలంగా రెండు వర్గాల మధ్య గొడవలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందంటూ కేసు నమోదైంది. 153 ం కింద రెండు మతాలు, రెండు కులాల మధ్య విద్వేషాలుకు అవకాశం ఉందంటూ మరో సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. 505(2) కింద తాను చెబుతున్నది రూమర్ అని తెలిసినప్పటికీ కావాలని చెప్పడంతో గొడవలు జరిగే అవకాశం ఉందంటూ మరో సెక్షన్ కింద కేసు నమోదు అయ్యింది. మొత్తానికి సెక్షన్స్ అన్నీ వాడేసి మరీ కేసు ఫైల్ చేశారు.వాలంటీర్ వ్యవస్థపై ప్రభుత్వాన్ని జనసేన అధినేత పవన్కల్యాణ్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇన్ని వ్యవస్థలు ఉండగా వాలంటీర్లతో పనేంటి? అని ప్రశ్నించారు. ప్రజలను అదుపు చేయడానికే వాలంటీర్ వ్యవస్థను తెచ్చారని ఆరోపించారు. వాలంటీర్లు సేకరించిన డేటా ఎక్కడికి వెళ్తుంది? అని ప్రశ్నించారు. తాను చెప్పేది అందరు వాలంటీర్ల గురించి కాదన్నారు. ఈ డేటా వేరే వాళ్ల చేతుల్లోకి వెళ్తోందని తెలిఎారు. పది మంది ఇంటింటికీ తిరుగుతుంటే ఎలా? అని ప్రశ్నించారు. వాలంటీర్లకు 5 వేలు ఇచ్చి ఇంట్లో దూరే అవకాశమిచ్చారని, ప్రతి ఇంటి డేటా అంతా వాలంటీర్లకి తెలుసనారు. ఎవరు ఎక్కడికి వెళ్తున్నారో అంతా వాళ్లకి తెలుస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్దేశం మరోలా ఉండవచ్చు.. సెన్సిటీవ్ ఇన్ఫర్మేషన్ బయటకు వెళ్తే ఎలా? అని పవన్కల్యాణ్ ప్రశ్నించారు.

బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానంటీఎస్ ఆర్ఎస్ ప్రిన్సిపాల్ వర్ధిని

మెదక్, జులై 13:(నేటినిజం ప్రతినిధి): మెదక్ పట్టణంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వర్ధిని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి 6, 7, 8వ తరగతిలో సీట్లు ఖాళీలున్నాయని పేర్కొన్నారు.

ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 18 తేదీ లోగా స్థానిక పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు తోపాటు బోనఫైడ్ సర్టిఫికెట్, ఒక ఫోటో పాఠశాలలో సమర్పించాలని పేర్కొన్నారు.

మెదక్ లోని పాఠశాలలో 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.

మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామ న్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నిరసన సెగలు..

మహబూబాబాద్, జులై 13:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి సబ్ స్టేషన్ ముందు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యాలకు నిరసనగా, కాంగ్రెస్ పార్టీనీ వ్యతిరేకిస్తూ రైతులతో కలిసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నిరసనలు తెలియచేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రైతులను ఆదుకుంటున్న ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అని అన్నారు.

రైతులకు 3గంటల కరెంట్ చాలు అన్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని అన్నారు.తెలంగాణ రైతాంగానికి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సామ్రాజ్యాన్ని కొనసాగించాలని, రైతుల కోసం అనేక వ్యవసాయ మరియు రైతు సంక్షేమ పథకాలు అమలు చేసి రైతులకు రైతు బంధు,24గంటల ఉచిత కరెంటు, రైతు భీమా,సబ్సిడీలో ఎరువులు ఇస్తున్న రైతులను ఆదుకుంటున్న మహనీయుడు సీఎం కేసీఆర్ కే దక్కుతుందనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్,మండల పార్టీ ఉపాధ్యక్షులు బానోత్ వెంకన్న, కనుకుంట్ల వెంకన్న, బంధు వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, జ్ఞానేశ్వర చారి,కేశబోయిన కుమారస్వామి, బోసగిరి లింగమూర్తి, ఆరుట్ల వెంకట్ రెడ్డి, కుకట్ల వీరన్న, జాటోత్ దాస్రు,భూక్యా దాస్రు, మల్లికార్జున చారి, మోత్య తండా సర్పంచ్ ధరవత్ బీమా, మొర్రిగాడుదుల శ్రీనివాస్,చిలుక బిక్షపతి, దంతాలపెల్లి ఉపేందర్,బొల్లు ఉషయ్య, ఇబ్రహీం, నునావత్ బాలు, జాటోత్ హేమని, దంతలపెల్లి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు..

ఆయిల్ పామ్ నర్సరీలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ, జులై 13: (నేటినిజం ప్రతినిధి): గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాకు కేటాయించబడిన ఆయిల్ పాం కంపెనీ అయినటువంటి కే.ఎన్ బయో సైన్సెస్ వారి నర్సరీ ని సందర్శించారు. నర్సరీలో మొక్కల పెంపకం, రైతుల వివరాలు, రాయితీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నర్సరీలను తిమ్మాపూర్ లో 10 ఎకరాలలో, సెంట్రల్ జైలు ఆవరణలో 21 ఎకరాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. నర్సరీలలో మొక్కలను పెంచడానికి అవసరమైన విత్తనాలను కోస్టారికా, ఇండోనేషియా నుండి దిగుమతి చేయడం జరుగుతుందని, దిగుమతి చేసిన విత్తనాలను మొదట షేడ్ నెట్ కింద నాలుగు నెలలు పెంచి, ఆ తర్వాత నాలుగు నెలల వయసున్న మొక్కలను బయట సెకండరీ నర్సరీలో 8 నెలలు పించి, ఆ ఎదిగిన మొక్కలను రైతులకు రాయితీపై సరఫరా చేస్తారనీ తెలిపారు. ప్రస్తుతం ఈ రెండు నర్సరీలో కలిపి 3 లక్షల 75వేల మొక్కలు పెంచుతున్నారనీ అన్నారు. రైతులకు ఒక ఎకరానికి మొక్కలపై రాయితీ రూ.11000, తోట యజమాన్యం ఎరువులకు రూ. 2100, అంతర పంటలకు రూ. 2100, బిందు సేద్యం ఎకరమునకు 15,000 నుండి 16,000 వరకు ఇవ్వడం జరుగుతుంది. ఆపై రెండు, మూడు, నాలుగు సంవత్సరాలు ఎకరానికి 4,200 చొప్పున రాయితీ ఇస్తారనీ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జిల్లా లక్ష్యం 5900 ఎకరాలు. ఇందులో కేవన్ బయో సైన్సెస్ వారి లక్ష్యం 3500 ఎకరాలు, రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి లక్ష్యం 2400 ఎకరాలు ఇప్పటి వరకు 630 ఎకరాలు మంజూరు చేసి, రైతులకు మొక్కలు సరఫరా చేయగ రైతులు మొక్కలు నాటుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్శనలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధిక

ఖమ్మంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను సీజ్ చేసిన డిఈవో సోమశేఖరశర్మ

-ఉద్రిక్తంగా మారిన విద్యార్థి ప్రజాసంఘాల ఆందోళన

- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అన్ని విద్యాసంస్థలపై చర్యలకు విద్యాశాఖ అధికారులు పునుకోవాలి

ఖమ్మం, జులై 13: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా ఖమ్మం జిల్లా ప్రజలను మోసం చేస్తూన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు తుడుం ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శిలు ఇటికల రామకృష్ణ, మస్తాన్, వెంకటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎదుట వామపక్ష విద్యార్థి, యువజన, మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ రద్దు చేయాలని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాల కొనసాగిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యంపై తక్షణమే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లక్షలాది రూపాయలు ఫీజులు దండుకుంటూ విద్యార్థులకు నాణ్యమైనటువంటి విద్య అందించకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండానే గుర్తింపు ఉన్నట్లు ప్రజలను, అధికారులను వోనం చేయడమే కాకుండా మభ్యపెడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నడుపుతున్న అధికారులు చోద్యం చూడటం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కనీస సౌకర్యాలు లేకుండా ప్లే గ్రౌండ్, ఫైర్ సేఫ్టీ, ఫీజుల బోర్డు కూడా ఏర్పాటు చేయకుండా కమర్షియల్ బిల్డింగ్ లో విద్యా సంస్థను ఎలా నడుపుతారని వారు ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థులు రోడ్డున పడకుండా ప్రభుత్వం చర్యలకు పూనుకోవాల న్నారు. జిల్లాలో అనేక పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవడం లేదని అలాంటి విద్యాసంస్థల అన్నిటి పైన ప్రభుత్వం చర్యలకు పూనుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు చేరుకుని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పైన చర్యలు తీసుకుంటున్నా మని వారు తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను సీజ్ చేస్తున్నామని మా అనుమతి లేకుండా ఈ పాఠశాల ఎవరు తెరవడం కుదరదని విద్యాశాఖ అధికారులు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష మహిళ, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు సిహెచ్ శిరోమణి, పోటు కళావతి, ఝాన్సీ, మంగతాయి, మదుపల్లి లక్ష్మణ్, తేలే రాకేష్, నాన్నబాల రామకృష్ణ, బషిరుద్దీన్, చందు, ప్రేమ్ సింగ్, రమేష్, నాగరాజు, దీపిక, లక్ష్మణ్, వినయ్, కార్తీక్, యువరాజ్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరంపై పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు...

అమరావతి జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్).;బీజేపీ ఏపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే జగన్ సర్కార్‌పై పురంధేశ్వరి ధ్వజమెత్తారు. పోలవరంపై కీలక వ్యాఖ్యలు చేసారు. పోలవరంపై కేంద్రం ఎక్కడా జాప్యం చేయలేదని స్పష్టం చేశారు. ఇటీవల రూ.12 వేల కోట్లు పోలవరంకి కేంద్రం ఇచ్చిందన్నారు. పోలవరం మీరు కట్టకుంటే కేంద్రానికి అప్పచెప్పాల న్నారు. పోలవరం విషయంలో కేంద్రం ఎప్పుడూ వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇప్పటిదాకా బిల్లులు చెల్లించలేదని మండిపడ్డారు.బీజేపీ.. అభివృద్ధికి పెద్దపీట వేసే పార్టీ అని.. అవినీతిని వ్యతిరేకించే పార్టీ అని అన్నారు. ఏపీలో బీజేపీ అన్ని విధాలా సహకారం అందించిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అందించిన సహకారం ఎలాంటిదో చూడాలన్నారు. ఏపీలోని రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. కేంద్రం చలవతోనే రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి చెందాయన్నారుజాతీయ రహదారులు 8623 కిలో మీటర్ల నిర్మాణాలకు రూ.1 లక్షా 15 వేల కోట్లు కేంద్రం కేటాయించిందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రహదారులు వేసిందో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఉన్న రోడ్ల పరిస్థితి ప్రజలందరికీ తెలుసన్నారు. ఏపీ డివిజన్ యాక్ట్ ప్రకారం రెండేళ్లలోనే జాతీయ విద్యాసంస్థలన్నీ కేంద్రం ఏపీలో నిర్మించిందన్నారు. ఎయిర్ పోర్టుల విస్తరణను కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఏపీలో అభివృద్ధి జరిగిందన్నారు. విజయవాడ ఎయిర్‌పోర్టు విస్తరణ, వలు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. పెట్టుబడులు రాష్ట్రానికి రావడం లేదని.. ఉన్నవి తరలిపోతున్నాయని పురంధేశ్వరి వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలోని నిమ్స్‌ను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్ఆర్‌జీపీ కింద 2022 - 23 వరకు 8 వేలకు కోట్లకు పైగా వచ్చాయన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మందికి ఉచిత బియ్యం అందుతోందన్నారు. ఈ ఏడాది బియ్యం ద్వారా 10 వేల కోట్లకు పైగా రాష్ట్రానికి అందిందని తెలిపారు. సీఎం జగన్ ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రూ.12 వేలు ఇస్తామన్నారని.. దానిపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇస్తున్న రూ.6 వేలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. రైతులను సీఎం మోసం చేయడం కాదా అంటూ మండిపడ్డారు. రైల్వేలో 72 స్టేషన్‌ల అభివృద్ధికి కేంద్రమే సహాయ సహకారాలు అందించిందన్నారు. ఏపీ ప్రభుత్వం సహకరిస్తే అన్ని అభివృద్ధి చెందుతాయని... లేకుంటే పెండింగ్‌లో ఉన్నవి పెండింగ్‌లోనే ఉండిపోతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.46,836 కోట్లు గ్రాంట్లు ద్వారా రాష్ట్రానికి అందిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నేరుగా సర్పంచ్‌ల అకౌంట్‌లలోకి నిధులు విడుదల చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా పక్కదారి పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించలేని పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం ఉందన్నారు. మహిళలు మొబైల్ ఊపడానికే తప్ప దిశా ఎందుకు పనికిరావడం లేదని విమర్శించారు. విశాఖలో ఎంపీ కుటుంబానికే రక్షణ లేదన్నారు. నాసిరకం మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తోందని మండిపడ్డారు.నాణ్యత లేని బ్రాండ్లను విక్రయిస్తున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లడం లేదా అంటూ నిలదీశారు. మద్యం బ్రాండ్ల ద్వారా 20 శాతం ఓనర్‌కు వెళితే 80 శాతం ప్రభుత్వానికి వస్తుందరి.. అందులో 25 శాతం బిల్లులే లేవని అన్నారు. మైనింగ్ వ్యాపారులపై దాడులు చేయించి తనకు అనుకూలంగా ఉన్నవారికి ఇప్పించుకుంటూ దోచుకున్నారని ఆరోపించారు. ఇసుక లోడ్ కొనాలంటే రూ.40 వేలని.. ఇసుక ద్వారా జరుగుతున్న అవినీతిని ఒక సంస్థకు కేటాయిస్తూ దోచుకున్నారని మండిపడ్డారు. ఇసుక మాఫియా రాష్ట్రంలో నడుస్తోందన్నారు. విశాఖలో ఒక వ్యక్తి ల్యాండ్ కబ్జా చేస్తే.. కడప నుంచి వచ్చిన వారు బెదిరిస్తే.. కోర్టుకు వెళ్లి గెలిచి తన ల్యాండ్ గెలుచుకున్నారని తెలిపారు. ఎక్కడ భూమి కనబడితే అక్కడ కబ్జా చేస్తున్నారని ఏపీ బీజేపీ చీఫ్ విమర్శించారు.

ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ములుగు జిల్లా ఎస్పీ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్

ములుగు , జులై 13: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా లోని ఎటునాగారం పోలీస్ స్టేషన్ ను గురువారం నాడు జిల్లా ఎస్పీ గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది తనిఖీలో భాగంగా స్టేషన్లోని రికార్డ్స్ ను తనిఖీ చేసారు కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను స్థానిక ఎస్సై మరియు సీఐలను అడిగి తెలుసుకుని తగు సూచనలను సలహాలను అందించారు. స్టేషన్ లోని ఆయుదాలను వాటి యొక్క నిర్వహణ భద్రత వంటి అంశాలను పరిశీలించారు. పనితీరు మరియు ఉపయోగం అంటే అంశాలపై సిబ్బందిని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి సిరిశెట్టి సంకీర్త్ ఐ పి ఎస్ సి ఐ ఏటూరునాగారం రాజు ఎస్ ఐ కృష్ణ ప్రసాద్ గారు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న-రాజ శేఖర్ గంగ పుత్ర

హైదరాబాద్ జూలై 13 ();అంబర్ పేట ప్రేమ్ నగర్ లో శ్రీ ముత్యాలమ్మ,నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ప్రముఖ వ్యాపారి రావుల వీరేశం ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బి సి విద్యార్థి విభాగం నాయకుడు రాజ శేఖర్ గంగపుత్ర పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ మనిషి దగ్గర ఎన్ని కోట్లు ఉన్నా అన్నం లేనిదే జీవించలేమని,ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో పేద ప్రజలకు అన్నార్థులకు తమకు తోచిన సహాయంగా అన్న దానం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కోన అంజయ్య గుప్తా,ప్రధాన కార్యదర్శి కొంపరి నరసింహులు,పెంటం యాదగిరి,ముదిగుండ సరోజిని,గెడ్డం మల్లేష్,హరీష్,బి.జె.పి.నాయకుడు తిరుపతి గుప్తా,కె.రామా చందర్,దామోదర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో వాలంటీర్ వ్యవస్థకు కేంద్ర స్థానాన్ని ఎందుకు పెట్టాల్సి వచ్చింది

-వాలంటీర్ వ్యవస్థపై పవన్ కల్యాణ్ మరోసారి విమర్శలు

తాడేపల్లిగూడెం జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్).: ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వాలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి విమర్శలు గుప్పించారు. వాలంటీర్ వ్యవస్థకు కేంద్ర స్థానం హైదరాబాద్‌లోని నానక్ రామ్ గూడలో ఉందని, అక్కడ ఎందుకు పెట్టాల్సి వచ్చిందని ప్రశ్నించారు. వారాహి యాత్రలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సభలో మాట్లాడారు.మేము కష్టపడ్డాం. సంపాదించాం. నీ లాగా అడ్డంగా దోచుకోలేదు. బ్యాంక్లు అడ్డగోలుగా దోచుకోలేదు. వాలంటీర్ వ్యవస్థ కేంద్ర స్థానం హైదరాబాద్‌లోని నానక్ రామ్‌గూడలో ఉంది. అక్కడ ఎందుకు పెట్టాల్సి వచ్చింది. నీ వాలంటీర్ వ్యవస్థలో కొన్ని పుచ్చులు, కుళ్ళిపోయిన నీచ వ్యక్తులు ఉంటే నువ్వు ఏం చేస్తున్నావు. నువ్వు పరిశీలించుకో జగన్" అని మండిపడ్డారు. మహిళా కమిషన్ ఉందని, మాట్లాడితే నాకు నోటీసులు పంపుతుందని అన్నారు. ఇబ్బందులు పెట్టే వాలంటీర్లపై పోలీసు స్టేషన్ దగ్గరకు, కలెక్టర్ దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. నేరం చేసే వాలంటీర్లకు భయం లేదని హెచ్చరించారు. " మా జగన్ జైలుకు వెళ్లి వచ్చాడు. మేము వెళ్తాం అని తేలిగ్గా అంటున్నారు'' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.జనసేన జనవాణి ప్రారంభించడానికి వైసీపీ వాలంటీరే కారణమని పవన్ అన్నారు. ఒక అమ్మాయి ఆ మహిళా వాలంటీర్‌పై తనకు ఫిర్యాదు చేసినందుకు ఆమెను చంపేశారని అన్నారు. బ్రాంది తాగడు. విస్కీ తాగడు. కానీ లక్ష కోట్లు సారా తాగించేస్తాడని జగన్‌పై ధ్వజమెత్తారు. "ఆడపిల్లల తాళిబొట్లు తెగిపోతే అప్పుడు నవ్వుతాడు. సినీ నటుడు కృష్ణ చనిపోతే, పరామర్శకు వచ్చి అక్కడ నవ్వుతాడు. అసలు మనీషేనా అతను. లక్ష కోట్లు వేసేశాడు.. తరువాత మా నాన్న చనిపోయాడంటూ రాజకీయం చేశాడు. నీ బాధ భరించలేక నిన్ను సీఎం చేస్తే ప్రజల జీవితం దుర్భరం చేశావ్" అని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు."మద్య నిషేధం సాధ్యమా కాదా.? ఆడపిల్లలు వద్దనుకునే చోట మద్యం షాపులు వద్దు. ప్రపంచంలో ఎక్కడా మద్యపాన నిషేధం జరగలేదు. మహిళలు వద్దనుకునే చోట మద్య నిషేధం విధిద్దాం. జనసేన భవిష్యత్తులో నాణ్యమైన మద్యాన్ని పాత ధరలకే ఇచ్చేలా చూస్తుంది. జగన్‌పై పుస్తకం రాస్తారంటా.. ఏ ఛాప్టర్ లో ఏముంటుందో నాకు తెలుసు. అక్రమాలు ఎలా చేయాలో జగన్ ఛాప్టర్ల వారీగా రాస్తాడు. నేను బీజేపీలో ఉన్నానని ముస్లింలు నన్ను నమ్మరు. అందుకే వారు వైసీపీ వైపు ఉంటామంటారు. కానీ నేను ముస్లింల వైపే ఉంటాను. మైనార్టీలు ఇష్టపడే జగన్ ముస్లింలకు అనేక పథకాలు ఎత్తేశాడు. నేను బీజేపీతో ఉన్నానా లేదా ముస్లింలకు అనవసరం.. మీకు న్యాయం చేస్తానని నన్ను నమ్మండి." అని పవన్ అన్నారు.

ఎమ్మెల్యేగా లేకున్నా..ప్రజల్లో గెలిచినట్టే..

-పదవిపై వ్యామోహం లేదు, తపనంతా అభివృద్ధిపైనే..

-పార్టీ టికెట్ ఇస్తే గెలిచి, ఐదో సారి ప్రజలకు సేవ చేయడానికి సిద్ధం-ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, జులై 13:(నేటి నిజం ప్రతినిధి): పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వాఖ్యల పట్ల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జి వద్ద ఎమ్మెల్యే రమేష్ బాబు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూవిద్యుత్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ నాయకులే మౌన దీక్ష చేపట్టారని ఎద్దేవా చేశారు. రైతుల జోలికి వస్తే సహించేది లేదని ఘాటుగా హెచ్చరికలు చేశారు. రాష్ట్ర ఏర్పాటుకు బద్ధ వ్యతిరేకగా వ్యవహరించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రావాలంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వాక్యాలు విడ్డూరంగా ఉందని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు ఆ పార్టీ నాయకులే మౌన దీక్ష చేపట్టారని విమర్శించారు. నల్లగొండ నాయకులు కూడా ఆయన పనితీరుపై విమర్శిస్తుండడం రేవంత్ రెడ్డి పనితీరుకు నిదర్శనం అని అన్నారు. ఇక వేములవాడలోప్రస్తుత రాజకీయ పరిస్థితులపై పలు ఆసక్తికరమైన వాక్యలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉన్నగా ఉన్న లేకున్నా పర్వాలేదని, పదవిపై వ్యామోహం లేదన్నారు.ఇప్పటికే నాలుగు సార్లు ప్రజలు తనను నమ్మి గెలిపించారని, ప్రజల్లో తానెప్పుడో గెలిచానని అన్నారు. పార్టీలో కొంత మంది అటు ఇటు అంటున్నారని, అన్ని విషయాలు గమనిస్తూనే ఉన్నానని తెలిపారు. తాను వెళ్లి పోయాక జాగలు కబ్జాలు చేయాలని చూస్తున్నారని,

ఇక్కడ ప్రజల ఆస్తులు కబ్జా చేస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని సవాల్ విసిరారు. పార్టీ టికెట్ తన చేతుల్లో లేదని, టికెట్ ఇచ్చే నిర్ణయం పార్టీ చేతుల్లో ఉందని స్పష్టం చేశారు. పార్టీలో కొంత మంది అటు ఇటు కానీ దొంగలు ఉన్నారని తెలుసని దుయ్యబట్టారు. ఇక్కడ ఒక నాయకుడు నాలుగు సార్లు ఓడిపోయాడని ఇటీవల మళ్ళీ ఆశలు చిగురిస్తున్నాయని విడ్డూరంగా విమర్శించారు. సవాల్ విసిరుతున్నా నని ఐదో సారి పోటీ సిద్ధం కావాలని అంటూనే పార్టీ ఆదేశిస్తే ఓటమి చవిచూపిస్తానని హెచ్చరిక చేశారు. మళ్లీ కోర్టును ఆశ్రయించాడని విమర్శిస్తూనే, సాక్షాత్తు రేవంత్ రెడ్డి మూడు కోట్ల రూపాయలు పంచుతూ కెమెరాకు చిక్కితే దోషిగానివాడు నేనెలా అవుతానని ప్రశ్నించారు. నాకు పదవి మీద వ్యామోహం లేదని నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచి ప్రాంత ప్రజలకు సేవ చేశానని అన్నారు. టికెట్ ఇచ్చేది నా బాధ్యత కాదని అది పార్టీ చూసుకుంటుందని చెప్పుకొచ్చారు. తను పక్కన పెట్టాలని చాలామంది చూస్తున్నారని, పదవి ఉన్నా లేకున్నాఈ ప్రాంత ప్రజల పరిష్కారానికి ప్రజల కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు.నాయకుడు ప్రజల గుండెల్లో ఉండాలి కానీ ఫ్లెక్సీ ఫోటోలో కాదంటూనే... నిజాయితీగా పని చేసే వారిని మాత్రమే పార్టీలోకి అనుమతించాలంటూ వాక్యనించారు. పార్టీలోని కొందరు ఆటో కాలు ఇటో కాలు వేసి చూస్తున్నారని అది గమనిస్తున్నానని నేను చిన్ననాటి నుండే రాజకీయాల్లో ఉన్నందున నాకేమో కొత్త కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ గూడూరి ప్రవీణ్, జగిత్యాల జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మాజీ మార్కెఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, సెస్ చైర్మెన్ రామ రావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎంపీపీలు బూర వజ్రమ్మ, చంద్రయ్య గౌడ్, రేణుక, జెడ్పీటిసి లు మ్యాకల రవి, ఏశ వాణి, గట్ల మీనయ్య, నాగం భూమయ్య, సెస్ డైరెక్టర్ లు రేగులపాటి హరిచరణ్ రావు, ఆకుల దేవ రాజం, ఆకుల గంగారం, పొన్నాల శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవ రెడ్డి, ఏఎంసీ చైర్మన్, రైతుబంధు సమితి అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలు రైతులు పాల్గొన్నారు.

శరతులు లేకుండా పోడు భూములకు హక్కులు..

Redco ఛైర్మెన్ వై. సతీష్ రెడ్డి....

ములుగు , జులై 13: (నేటినిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ షరతులు లేకుండా పోడు భూములకు హక్కులు కల్పించారని తెలంగాణ రాష్ట్రRedco చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు .ఈరోజు ఆయన ములుగు మండలంలోని ఎంకన్న గూడెం గ్రామపంచాయతీలో ములుగు తాసిల్దార్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగ జ్యోతి తో ముఖ్యఅతిథిగా పాల్గొని పోడు పట్టా పాసుపుస్తకాల పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులకు పట్టాలు పంపిణీ చేసి ముఖ్య మంత్రి కేసీఆర్ వారికి పట్టాభిషేకం చేశారని ఎటువంటి షరతులు లేకుండా రైతులు వారి తరతరాలు ఆ భూమిని అనుభవించే విధంగా ఆ భూములలో బోర్లు వేసుకొని మోటార్లు బిగించుకొని వ్యవసాయం చేసుకునే విధంగా పూర్తి హక్కులు వారికి కల్పించారని ఆయన అన్నారు ఈ రైతులకు పెట్టుబడి సాయం కింద సాధారణ రైతు లాగానే 10,000 రూపాయల రైతుబంధు కూడా అందుతుందని అడవి బిడ్డలకు పోడు భూములు అందిస్తూనే మరోవైపు వాతావరణ సమతుల్యం దెబ్బతినకుండా అడవులను పెంచే కార్యక్రమాన్ని సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఇక్బాల్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జడ్పిటిసి సకినాల భవాని, ఎంపీపీ శ్రీదేవి,ఆత్మా ఛైర్మెన్ చక్రపాణి,స్థానిక టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అప్పాజీ ఐలయ్య, శ్రీరాం ప్రశాంత్,అల్లం.నారాయణ ,పోడు పట్టాల లబ్ధిదారులు తదితులున్నారు

ఏపీ విద్యా విధానాన్ని ఆఫ్ట్రాల్ తెలంగాణతో పోల్చి చూడటం సరికాదు

- ఏపీ మంత్రి బొత్స వ్యాఖ్యలపై మంత్రి గంగుల కమలాకర్ స్ట్రాంగ్ కౌంటర్

కరీంనగర్ జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్).: ఏపీ విద్యా విధానాన్ని ఆఫ్ట్రాల్ తెలంగాణతో పోల్చి చూడటం సరికాదు అంటూ ఏపీ మంత్రి బొత్ససత్యానారాయణ చేసిన వ్యాఖ్యల పై మంత్రి గంగుల కమలాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఫెయిల్ అయిందన్నారు. "బొత్స సత్యనారాయణ ముందు నువ్వు తెలుసుకో.. నీ దగ్గర ఉన్న గురుకులాలు ఎన్ని.. మా దగ్గర ఎన్ని ఉన్నాయో చూడు. నీ తలకాయ ఎక్కడ పెట్టుకుంటావు.. నీ దగ్గర విద్యా వ్యవస్థ ఉందా.. నువ్వా మా విద్యార్థుల గురించి మాట్లాడేది. మా దగ్గర 1009 గురుకులాలు ఉంటే.. నీ దగ్గర 289 కూడా లేవు.. టీఎస్‌పీఎస్సీలో దొంగలను పట్టుకుందిమేమే. ఏపీపీఎస్సీలో సీతారామరాజు అనే దొంగ అడ్డంగా దొరకలేదా. జగన్ దొంగ నాటకాలను ప్రజలు చూస్తున్నారు. తెలంగాణ మీద ఇంకా కుట్రలేనా" అంటూ మంత్రి గంగుల విరుచుకుపడ్డారు.

హిమాన్ను చెప్పింది కరెక్టే...

అలాగే సీఎం కేసీఆర్ మనుమడు, మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్ను మాట్లాడిన దాంట్లో తప్పేమీ లేదన్నారు. ఉమ్మడి పాలన పాపాలను కడిగేస్తున్నామన్నారు. మన ఊరు... మన బడితో పాఠశాల రూపురేఖలు మార్చామని మంత్రి గంగుల కమలాకర్ చెప్పుకొచ్చారు.

ఇంతకీ హిమాన్ను ఏమన్నారంటే...

అన్ని హంగులతో రూపుదిద్దుకున్న హైదరాబాద్ గౌలిదొడ్డిలోని కేశవనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పుట్టిన రోజు సందర్భంగా హిమాన్ను నిన్న (బుధవారం) ప్రారంభించారు. ఈ పాఠశాలలో పరిస్థితిని చూసి చలించిన హిమాన్ను స్కూల్‌ను దత్తత తీసుకుని, తాను సేకరించిన నిధులతో బడిని ఆధునికీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిమాన్ను భావోద్వేగంగా ప్రసంగించారు. తాను తొలిసారిగా ఈ బడిని సందర్శించినప్పుడు సౌకర్యాల లేక అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను చూసి ఎంతో బాధపడ్డానని.. కళ్లలోంచి నీళ్లొచ్చాయని హిమాన్ను పేర్కొన్నారు.కాగా.. కేశవనగర్ ప్రభుత్వ పాఠశాల పరిస్థితిపై హిమాన్ను చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాష్ట్రంలో ప్రభుత్వ బడుల దుస్థితికి హిమాన్ను వ్యాఖ్యలే నిదర్శనమంటూ పలువురు నెటిజన్లు వ్యాఖ్యలు చేశారు.

ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గుబాటి పురంధేశ్వరి

విజయవాడ జూలై 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్).: ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని బీజేపీ పార్టీ కార్యాయలంలో ఏపీ బీజేపీ నూతన అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్ట్ చేరుకున్న పురంధేశ్వరికి బీజేపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి), మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఘన స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో గజమాలతో బీజేపీ నేతలు స్వాగతం చెప్పారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి భారీ ర్యాలీతో ఏపీ బీజేపీ చీఫ్ బీజేపీ పార్టీ ఆఫీస్‌కు చేరుకున్నారు. బీజేపీ పార్టీ ఆఫీస్ వద్ద కూడా బాణాసంచాతో పురంధేశ్వరికి బీజేపీ నేతలు స్వాగతం పలికారు. అనంతరం ఏపీ బీజేపీ అధ్యక్షురాలికి పురంధేశ్వరి బాధ్యతలు స్వీకరించే కార్యక్రమం జరిగింది. అనంతరం పురంధేశ్వరికి బీజేపీ నేతలు శాలువాలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు.

మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ప్రాజెక్ట్ అధికారి ఏటూరు నాగారం శ్రీ అంకిత్, ఐఎఎస్

ములుగు , జులై 13: (నేటినిజం ప్రతినిధి): ల్యాబొరేటరీని పరిశీలించి, సెల్ కౌంటర్ పనితీరు, రియాజెంట్ల లభ్యత, మలేరియా మరియు డెంగ్యూ టెస్టింగ్ కిట్‌లు, రోజువారీ పరీక్షలు నిర్వహించడం మొదలైన వాటిపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు.

మెడికల్ ఆఫీసర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం రోగులకు మందులు పంపిణీ చేసే ఫార్మసీ గధిని తనిఖీ చేసి, మెడిసిన్స్ ఇష్యూ రిజిస్టర్ తనిఖీ చేసి, రోజువారీ ఔట్ పేషెంట్లు సందర్శించడం, వ్యాధులు నివేదించడం, ఏదైనా తీవ్రమైన జ్వరాలు నివేదించడం, పాము కాటు మరియు కుక్క కాటుకు సంబంధించిన మందులు మరియు ఇంజెక్ష

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రమేష్

రాజన్న సిరిసిల్ల, జులై 13:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని అర్బన్ కస్తూర్బా గాంధీ బాలికలపాఠశాలనుగురువారం జిల్లా విద్యాధికారి రమేష్ సందర్శించి 10 తరగతి విద్యార్థుల కు,ఉపాధ్యాయురాలకు పలు సూచనలుచేశారు.విద్యార్థులు కష్టపడిచదివి10 జిపి సాధించాలి అన్నారు..

విద్యార్థుల ను అన్ని సబ్జెక్టు ల నుండి ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు.కొన్ని అంశాల ను స్వయం గా భోదించారు. ప్రతిరోజు భోజనం కు సంబందించిన మెనూ ప్రకారం విద్యార్థుల కు వడ్డిస్తున్నారో లేదా అడిగి తెలుసుకున్నారు...

విద్యార్థుల కు స్టడీ అ వ ర్ లో సబ్జెక్టు ల వారీగా సూచనలు అందచేయాలి అని చెప్పారు.. ఆయన వెంట జిల్లా సెక్టోరియల్ అధికారి పద్మజ, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న , ఉపాధ్యాయురాల బృందం పాల్గొన్నారు..

అభివృద్ధి పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జులై 13:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మించిన నంది కమాన్ జంక్షన్, 1 కోటి 98 లక్షల రూపాయలతో బ్రిడ్జి నుండి వైకుంఠధామం వైపు 330 మీటర్ల మేర నిర్మించిన మూలవాగు బండ్, 2 కోట్ల 91 లక్షల రూపాయలతో నిర్మించిన వెజ్ మార్కెట్, 31 లక్షల 60 వేల రూపాయలతో నిర్మించిన బయో గ్యాస్ ప్లాంట్, మిషన్ భగీరథ ట్యాంక్, కోతులవారి కాలనీలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే గుడి చెరువు ప్రాంగణంలో శివార్చన స్టేజీ నిర్మాణం, గుడి చెరువు అభివృద్ధి పనులు, తదితర పనులకు శంఖుస్థాపన చేసేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి, శంఖుస్థాపనలకు చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, ఎస్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ పవన్ కుమార్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ఆర్‌డబి ఈఈ శ్యామ్ సుందర్, తహశీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీఈ తిరుపతి, ఏఈ లు నరసింహ, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేద్దాం

-చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మి నరసింహ రావు...

రాజన్న సిరిసిల్ల, జులై 13:(నేటినిజం ప్రతినిధి): ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అందుకు తమ ఆసుపత్రి సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మి నరసింహారావు అన్నారు. గురువారం వేములవాడ మండలం హనుమాజీపేట గ్రామంలో కరీంనగర్ చల్మెడ ఆనందరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాస్పిటల్ చైర్మన్ చల్మేడ లక్ష్మీ నరసింహరావు పాల్గొని మాట్లాడుతూ హనుమాజీపేట గ్రామంలో ఇప్పటికే ఆసుపత్రి వైద్యులు ఇంటింటా సర్వే నిర్వహించారని, ఇందులో కొంత మంది ప్రజలు బీపీ షుగర్ వ్యాధితో బాధపడుతున్నరని అలాగే మరికొంతమంది కంటి సమస్యలు గుండె సమస్యలతో బాధపడుతున్నట్టు గుర్తించామని అన్నారు. ఆపరేషన్ సర్జరీలు అవసరం ఉన్న వ్యక్తులను బస్ లో చల్మేడ హాస్పిటల్ కరీంనగర్ కి పంపించి ఉచితంగా చికిత్స అందిస్తామని అన్నారు. రాజకీయాల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం లేదని ప్రజాలకు ఉచితంగా వైద్యం అందించాలని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఎప్పుడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేట్ ఆస్పత్రి లాగా డబ్బులు కూడా పెట్టుకోవడానికి రాలేదని, ప్రజలకు మా వంతు సేవ చేయడానికి వచ్చామన్నారు. ఇంటింటా సర్వేలో భాగంగా 2000 ల మందికి పరీక్షలు నిర్వహించగా, ఇందులో 350 మందిని గుర్తించి ఉచిత క్యాంపులో వారికి మందులు పంపిణీ చేశారు. 120 మందికి సర్జరీలు, ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించి, వారిని కరీంనగర్ చల్మెడ ఆస్పత్రికి పంపించడం జరుగుతుందన్నారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్ సర్జరీలు మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త జంకే శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ తీగల రవీందర్ గౌడ్, వేములవాడ కౌన్సిలర్ నిమ్మచెట్టి విజయ్, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రూ.3 లక్షలతో ఎస్సీ సంఘం భవనం మిగిలిన పనులు

-జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

రాజన్న సిరిసిల్ల, జులై 13:(నేటినిజం ప్రతినిధి): కొనరావుపేట మండలం మర్రనపెట్ గ్రామంలో గ్రామంలో రూ.3.00 లక్షల జిల్లా పరిషత్ నిధులతో మంజూరు అయిన ఎస్సీ సంఘం భవనం బ్యాలెన్స్ పనికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ గురువారం భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్, ఎస్సీ సంఘం అధ్యక్షులు మరియు పాలకవర్గం సభ్యుల వినతి మేరకు 3.00 లక్షల రూపాయలు జడ్పీ నిధుల నుంచి మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. దళితులకు దళిత బంధు ద్వారా ఆర్థిక స్వాలంబన కల్పించి, వారిని ఆర్థికంగా నిలదిక్కుకొని బ్రతికే విధంగా ప్రతి దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆరెస్ అని కొనియాడారు. దళితుల యొక్క అభ్యున్నతికి పాటు పడే వ్యక్తి కేసిఆర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రతి ఇంటికి ఏదో ఒక రూపకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఆసరా పెన్షన్లు, పేదింటి ఆడపిల్లల పెళ్లిలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబరాక్ ద్వారా ఒక లక్ష రూపాయలను అందివ్వడం జరుగుతుందన్నారు. కెసిఆర్ కిట్, రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, కాళేశ్వరంప్రాజెక్ట్ ద్వారా పంట పొలాలకు సాగు నీరు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, అమ్మ ఒడి, ఆరోగ్య లక్ష్మి, 24 గంటల కరెంటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత డయాలసిస్ కేంద్రాలు, పల్లె దవాఖానాలు, బస్తీదవాఖానలు, మహిళల రక్షణ కొరకు షి టీమ్స్, పల్లె ప్రగతి, హరితహారం, అన్ని గ్రామాల్లో వైకుంఠ దామాలు, డంప్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ లు ఇంకా చెప్పుకుంటూ పోతే సీఎం కెసిఆర్ తెలంగాణ ప్రజల కోసం ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంశీధర్ రావు, పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, సీనియర్ నాయకులు న్యాలకొనీడ రాఘవ రెడ్డి, సతీష్, వార్డ్ మెంబెర్స్, ఎస్సీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర్శిటీ విసిలతో జగన్ సమావేశం

అమరావతి, జులై 13: కాలనుగుణ మార్పులకు అనుగుణంగా విద్యారంగంలోనూ మార్పులు రావాలని ఎపి ముఖ్యమంత్రి జగన్ అభిప్రాయపడ్డారు. తాడేపల్లిలో ఆయన విద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. పాఠశాల విద్య, ఉన్నత విద్యలో కీలక మార్పులకు అడుగులు వేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు, యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్లతో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ విద్యారంగంలో టెక్నాలజీని విరివిగా ఉపయోగించాలన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవసరమన్నారు. మార్పులకు ఇప్పుడే నాంది పలకాలన్నారు. ఇందులో భాగంగా విద్యారంగంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.

మన విద్యా విధానం ప్రపంచస్థాయిలో పోటీపడేలా ఉండాలన్నారు. మన ఫ్యాకల్టీ కూడా ఆ స్థాయిలో విద్యను అందించాలని ఆకాంక్షించారు. ఏఐ, వర్చువల్ రియాల్టీ, అగ్మెంటేషన్ రియాల్టీలను బోధనలో ఉపయోగించడంపై ప్రధానంగా చర్చించారు. ఈ సమీక్షకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ హేమచంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు.

బోనమెత్తిన వాణి విద్యాలయం విద్యార్థులు..

-సంస్కృతి, సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన..
-వాణి విద్యాలయం కరస్పాండెంట్ అనంతరెడ్డి..
-బద్ది పోచమ్మ బోనాలు సమర్పించిన చిన్నారులు..
-పోతరాజుల వేషధారణలో విద్యార్థులు..

రాజన్న సిరిసిల్ల, జులై 13:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని వాణి విద్యాయానికి చెందిన విద్యార్థులు శ్రీ బద్ది పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.

గురువారం వాణి విద్యాలయానికి చెందిన విద్యార్థులు, బాలికలను పట్టు వస్త్రాలతో బాలురులను పోతరాజు వేషధారణలో దప్పుసప్పుల మధ్య బద్ది పోచమ్మ అమ్మవారికి పోతరాజుల సింధులు వేస్తూ ఆడుతూ ఘనంగా బోనాల వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా కరస్పాండెంట్ లు అనంతరెడ్డి, పిల్లి మహేష్ లు మాట్లాడుతూతెలంగాణ సాంస్కృతి సాంప్రదాయమైన ఆషాడ మాసంలో వచ్చే బోనాలు పండుగను ఊరు రా గ్రామలో, పట్టణాలలో బోనాలను గ్రామదేవతలకు సమర్పించడం సాంప్రదాయంగా వస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతి కట్టు,బట్టు బోనం ఆచారాలపై విద్యార్థులకు చిన్నారులను వివరించారు.

పాడి, పంట, ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామదేవతలకు బోనాలను సమర్పించి ముక్కులు చెల్లించుకుంటూరని తెలిపారు. విద్యార్థినిలు పట్టు వస్త్రాలతో నెత్తిన బోనం ఎత్తి , విద్యార్థులు పోతరాజు వేషధారణలో దప్పుసప్పుల మధ్య బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం కన్నుల పండుగ విద్యార్థులు జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బత్తిని రాము, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పాయింట్ల కోసం స్క్రాప్ మార్చుకోండి !

హైదరాబాద్, జులై 13:ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ,రీ సైకల్ తో కలిసి హైదరాబాద్‌లో కమ్యూనిటీలను పర్యావరణ అనుకూలంగా ఉండేలా తీర్చి దిద్దడానికి 'రీఫ్యూయల్ విత్ రీసైకల్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం నగర వాసులు తమ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా పచ్చని మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడంలో చేతులు కలపాలని ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమం వ్యక్తులు ఖిఖీ కోడ్‌ను నమోదు చేసుకోవడానికి, తమ వ్యర్థాలను తూకం వేయడానికి మరియు నిర్దేశించబడిన ఇంధన స్టేషన్లలో ఇంధనం కోసం రీడీమ్ చేయగల క్రెడిట్‌లను సంపాదించడానికి అనుమతిస్తుంది. ఈ కార్యక్రమం యొక్క పైలట్ ప్రాజెక్ట్ ఆగష్టు 2023 వరకు హైదరాబాద్‌లోని 5 కంపెనీ నిర్వహించే ఇంధన స్టేషన్లలో అమలు చేయబడుతుంది మరియు తర్వాత ఈ కార్యాచరణ ఐ ఓ సి ఎల్ 34,000+ ఇంధన స్టేషన్‌లను కవర్ చేసేలా విస్తరించబడుతుంది.

ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితం, కార్డ్‌బోర్డ్, మొబైల్‌లు, ల్యాప్‌టాప్‌లు, నెట్‌వర్క్ పరికరాలు, కేబుల్‌లు మరియు ఇతర వస్తువులను నియమించబడిన ఇండియన్ ఆయిల్ ఇంధన స్టేషన్‌లకు ఇవ్వవచ్చు మరియు బదులుగా క్రెడిట్‌లను పొందవచ్చు. ఈ క్రెడిట్‌లను ఎంపిక చేసిన ఇంధన స్టేషన్లలో ఇంధనం కోసం చెల్లించడానికి ఉపయోగించవచ్చు. సంపాదించిన ప్రతి క్రెడిట్ 1 మిల్లీలీటర్ ఇంధనానికి సమానం మరియు 10 కిలోగ్రాముల కంటే ఎక్కువ వ్యర్థాలను అందించిన వ్యక్తులు ప్రత్యేకంగా అదనపు ఇంధనానికి అర్హులు.

ఇండియన్ ఆయిల్ యొక్క తెలంగాణ ఉ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీస్ (టాప్సో) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉ స్టేట్ హెడ్ బి అనిల్ కుమార్ మాట్లాడుతూ "రీ ఫ్యూయల్ విత్ రీ సైకల్ ' కార్యక్రమం పట్ల మేము చాలా ఆసక్తి గా వున్నాము. ఈ కార్యక్రమం వ్యర్థాలను బాధ్యతాయుతంగా పారవేయడాన్ని ప్రోత్సహిస్తుంది మరియు పునర్వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది" అని అన్నారు

రీ సైకల్ వ్యవస్థాపకుడు, సీఈఓ అభయ్ దేశ్‌పాండే మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్ట్ కు ఏటా 2.6 మిలియన్ టన్నుల కలుషితం కాని పొడి వ్యర్థాలను నేరుగా సేకరించే సామర్థ్యాన్ని కలిగి ఉంది, అదే సమయంలో కనిష్టంగా 16000 ప్రత్యక్ష మరియు 64000 పరోక్ష హరిత ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళ్లినందుకు ఐ ఓ సి ఎల్ అభినందనలు తెలియజేస్తున్నాము" అని అన్నారు

అక్టోబర్ 27-29 తేదీల్లో ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఏడో ఎడిషన్

హైదరాబాద్, జులై 13: డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీవోటీ), సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీవోఏఐ) సహ-హోస్ట్ చేయనున్న ఆసియా ప్రీమియర్ డిజిటల్ టెక్నాలజీ ఎగ్జిబిషన్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) ఏడో ఎడిషన్ న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో అక్టోబరు 27 నుంచి 29వ తేదీ వరకు జరగనుంది. 'గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్' థీమ్‌తో ఇది నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ఐఎంసీ 2023 ఈవెంట్‌లో దాదాపు లక్ష మంది పైగా పార్టిసిపెంట్‌లు, ఐదు వేలకు పైగా సీఎక్స్వో స్థాయి ప్రతినిధులు, 350 పైగా స్పీకర్లు, 400 పైగా ఎగ్జిబిటర్లు పాల్గొననున్నారు. ఈ సంవత్సరం, కీలకమైన ప్రోగ్రామ్‌లు 6జీ, 5జీ నెట్‌వర్క్‌లలో పురోగతి, టెలికమ్యూనికేషన్స్, ఇతర డొమైన్‌లలో ఏఐ పెరుగుతున్న వినియోగం, ఎడ్జ్ కంప్యూటింగ్, ఇండస్ట్రీ 4.0, ఇండియా స్టాక్ ఆవిర్భావంపై దృష్టి సారిస్తుంది. ఐఎంసీ 2023 బ్రాడ్‌కాస్ట్, సాట్-కామ్, తయారీ, సెమికండక్టర్స్ వంటి సాంకేతిక డొమైన్‌లకు ఎల్సినా, ఐఈఎస్ఎ, ఐఎస్‌పిఎ, డిఎఫ్ఐ, ఇతర వివిధ సంఘాలతో భాగస్వామ్యం ద్వారా విస్తరిస్తుంది. బీ2జీ ఉ బీ2బీ ఫోరమ్‌లు ఇండస్ట్రీ రౌండ్ టేబుల్స్, బిగ్ యూనివర్శిటీ, స్టూడెంట్ ఎంగేజ్‌మెంట్, గ్లోబల్ బయ్యర్ ఫోరమ్‌లను కూడా పరిచయం చేయాలని ప్లాన్ చేసింది. ఈ సందర్భంగా సీవోఏఐ చైర్మన్ పీకే మిట్టల్ మాట్లాడుతూ ఈ ఏడాది ఆసియాలోనే అతిపెద్ద టెలికాం ఈవెంట్ భారత్లో జరగనుందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్ పరిశ్రమకు ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అదనపు కార్యదర్శి వీఎల్ కాంతరావు మాట్లాడుతూ ఐఎంసీ అనేది పరిశ్రమకు, ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో టెలికాం పరిశ్రమ చాలా రూపాంతరం చెందిందన్నారు. ఆత్మనిర్భర్ భారత్, 5జీ రోల్‌అవుట్, 6జీ కోసం రోడ్‌మ్యాప్‌తో సహా టెలికాం రంగంలో దేశం వివిధ అంశాలలో అభివృద్ధి చెందిందన్నారు. ఈ సంవత్సరం ఐఎంసీ వద్ద 5జీ దేశాన్ని ఎలా మారుస్తుందో చూపించడానికి వ్యవసాయం, విద్య, లాజిస్టిక్స్, రవాణా మొదలైన వాటిలో ఉపయోగపడే వినియోగ కేసులు రావాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ ఉ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఇండియా మొబైల్ కాంగ్రెస్ దేశంలో ప్రధాన సాంకేతిక కార్యక్రమంగా అవతరించిందన్నారు. గత సంవత్సరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 5జీని ప్రారంభించారన్నారు. భారతదేశం అత్యంత వేగవంతమైన 5జీ రోల్‌అవుట్‌తో దేశంగా అవతరించిందన్నారు. తక్కువ వ్యవధిలో దాదాపు 2.75 లక్షల బీటీఎస్ 5జీని ప్రసరింపజేస్తోందని తెలిపారు. భారతదేశాన్ని టెక్నాలజీ డెవలపర్, టెలికాం తయారీదారు, ఎగుమతిదారుగా నిలబెట్టాలనుకుంటున్నామని పేర్కొన్నారు.

పేస్కేల్ పెంచడంపై వీఆర్ఏల హర్షం

-సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబులకు వీఆర్ఏల కృతజ్ఞతలు

రాజన్న సిరిసిల్ల, జులై 13:(నేటినిజం ప్రతినిధి): పేస్కేల్ పెంచడంపై వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ పట్టణంలో పేస్కేల్ ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబులకు విఆర్ఏలుకృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమతం అని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన అప్పటినుండి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విఆర్ఏలకు ఎమ్మెల్యే రమేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ మండలాల ఎంఆర్ఓలు నక్క శ్రీనివాస్, రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భాషా పరిమితులను అధికమిస్తోంది- తెలంగాణ & ఆంధ్రప్రదేశ్‌కు సామాజిక సంబంధిత టెలిప్లేల యొక్క గొప్ప జాబితాను తీసుకువస్తున్న జీ థియేటర్

హైదరాబాద్, జులై 13:హోన్నత సాంస్కృతిక వారసత్వం మరియు శక్తివంతమైన కళాత్మక కమ్యూనిటీకి ప్రసిద్ధి చెందినది తెలంగాణ. నాణ్యమైన వినోదం కోరుకుంటూ, ఆ తరహా వినోదం కోసం ఆసక్తి గా ఎదురుచూసే అశేష ప్రేక్షకులనూ కలిగి ఉంది. ఈ అంతరాన్ని పూరించాలనే ఉద్దేశ్యంతో, థియేటర్ యొక్క మాయా జాలాన్ని టెలివిజన్ స్క్రీన్‌లపైకి తీసుకురావడంలో అగ్రగామిగా ఉన్న జీ థియేటర్, తమ ప్రదర్శన పట్టికను విస్తరించి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాలో తమ అత్యంత ప్రసిద్ధ టెలిప్లేలను (టెలివిజన్ కోసం రికార్డ్ చేయబడిన నాటకాలు) తీసుకు వస్తామని ప్రకటించింది. ఈ టెలిప్లేలు కన్నడలో కూడా అందుబాటులో ఉంటాయి.

ఆసక్తికరంగా, ఆలోచనాత్మకంగా రూపొందించబడిన చారిత్రాత్మక కథనాలు, సస్పెన్స్ థ్రిల్లర్‌లు, లీగల్ డ్రామాలు మరియు సామాజిక సంబంధిత మానవ కథలలో చాలా వరకు తెలుగు మాట్లాడే ప్రేక్షకులకు సుపరిచితమైన ప్రసిద్ధ నటులు ఉన్నారు. 'పురుష్'లో నటించిన అశుతోష్ రానా , 2019 'కల్కి'తో సహా 14 కంటే ఎక్కువ తెలుగు చిత్రాలలో కనిపించారు. 'సర్ సర్ సరళ' నాటకాన్ని రచించి, దర్శకత్వం వహించి, అందులో నటించిన మకరంద్ దేశ్‌పాండే 2022లో 'ఖీఖీఖీ' మరియు 'తగ్గేదేలే ' వంటి చిత్రాలలో కనిపించారు. 'గుణేగర్' మరియు 'గుడియా కి షాదీ' చిత్రాల్లో నటించిన శ్వేతా బసు ప్రసాద్ 2018లో 'విజేత'తో సహా పలు తెలుగు సినిమాల్లో కూడా పనిచేశారు.

జీ థియేటర్ యొక్క అత్యంత ప్రజాదరణ పొందిన 'గుణేగర్', 'రిస్తోం కా లైవ్ టెలికాస్ట్', అగ్నిపంఖ్', 'రాంగ్ టర్న్', 'సర్ సర్ సరళ', 'ఇంటర్నల్ అఫైర్స్ ', 'మా రిటైర్ హోతీ హై', 'కోర్ట్ మార్షల్', 'సచ్ కహూన్ తో' మరియు 'శ్యామ్ కీ మమ్మీ'వంటి వాటిలో గజరాజ్ రావ్, హిమానీ శివపురి, మితా వశిష్ట్, రాజీవ్ ఖండేల్‌వాల్, గోవింద్ నామ్‌దేవ్, అహానా కుమ్రా వంటి ప్రసిద్ధ కళాకారులను కూడా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని ప్రేక్షకులు చూడవచ్చు. ఈ బహుళ-శైలి, ఆకర్షణీయమైన నాటకాలలో, వారు సార్వత్రిక సమస్యలు మరియు సంఘర్షణలతో పోరాడుతున్న అనేక రకాల సాపేక్ష పాత్రలను కూడా కలుస్తారు.

జీ స్పెషల్ ప్రాజెక్ట్స్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ శైలజా కేజ్రీవాల్ మాట్లాడుతూ , "రంగస్థలం కేవలం ఒక భాషకు పరిమితం కాదు. ఇది సార్వత్రిక ఆందోళనలతో పాతుకుపోయింది మరియు మానవులందరితో, వారికోసం మాట్లాడుతుంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వంటి సాంస్కృతిక చైతన్యవంతమైన రాష్ట్రాలకు మా సమర్పణలను అందుబాటులోకి తీసుకురావటానికి మేము వ్యూహరచన చేయడానికి ఇది ఒక కారణం. 'కోర్ట్ మార్షల్' మరియు 'పురుష్' వంటి శక్తివంతమైన టెలిప్లేలు లేదా సెక్సిజం మరియు పితృస్వామ్యానికి సంబంధించిన ఒక కోపమైన వ్యాఖ్య గా కనిపించే 'గుడియా' కి షాదీ వంటి సామాజిక కామెడీని ఏ భాషాపరమైన అవరోధం నిరోధించలేదని నిర్ధారించడానికి మేము ప్రయత్నిస్తున్నాము..." అని అన్నారు.

ఈ కొత్త కార్యక్రమం గురించి ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, కంటెంట్ అసలు భాషలో ప్లే అయినప్పటికీ, చందాదారులు తమ రిమోట్ ద్వారా హిందీ నుండి తమ భాష (తెలుగు)కి సులభంగా మారే అవకాశం కలిగి ఉంటారు.(డిష్ టీవీ ఉ ఆ2స్త్ర ? ఎల్లో బటన్; ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ- బ్లూ బటన్).

ఈ నాటకాలు జూలై 2023 నుండి ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు 'సౌత్ స్పెషల్ థియేటర్' పేరుతో ఒక ప్రత్యేక విభాగంలో ప్రసారం చేయబడతాయి. ఈ నాటకాలు తెలుగులో డిష్ టీవీ ఉ డి2హెచ్ రంగ్‌మంచ్ యాక్టివ్ మరియు ఎయిర్‌టెల్ థియేటర్‌లో అందుబాటులో ఉంటాయి.

IN THE COURT HON'BLE MVACT- Cum-HON'BLE XXVII ADDL CHIEF JUDGE :CITY CIVIL COURT: AT : SECUNDERABAD. O.P.No. 990 OF 2022

Between :
G.Sreenivas
...Petitioner
And
M. Bixapathi &others
…Respondents

To.
1. Mamidala Bixapathi
S/o Balaiah
Aged about: Major, Occ: Driver of Hire with TSRTC Bus Bearing No.TS-08-UA-4366,
R/o. H.No. 1-152,Challuru(V), Rajapet (Mandal),
Yadadri Dist,, Telanagana-508105
2.Pannala Raji Reddy
S/o Chitha Reddy
Aged about: Major,
Occ: owner of Hire with TSRTC Bus Bearing No.TS-08-UA-4366,
R/o. Block No.73/14, Rajiv Gruhakalpa Annojiguda(V),
Pocharam, Ghatkesar (Mandal),
Medchal Dist,
Telanagana-501301

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1 And respondent No.2) for compensation, and the same is posted for your appearance on **27-07-2023.**

You are advised to appear on **27-07-2023** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided ex party.

(BY THE ORDER OF THE COURT)

-E.BALA KRISHNA,
V. SHANTHI
M.PRASHANTH
Advocates
H. No.5-12-186-/8,
Mangapuram, H.B. Colony,
Moula Ali, Hyderabad – 40
Counsel for Petitioner

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD O.P. No. 509 of 2022

Between:
Smt. Barme Kistamma & Another
… Petitioners
And
Mr. Pitla Harish Kumar & Others
…Respondents

To
2. Mr. Kandi Shyam Kumar,
S/o. Anjaneyulu
Aged: Major, Occ: Business
R/o. H. No. 7-90, S.N. Colony, Sunday Market,
Sangareddy Town & District-502001.

NOTICE

Please take notice that in the above matter the petitioner had fil ed case against you Respondent No.2 for compensation for Rs.8,00,000/- and the same is posted for your appearance on **18-08-2023.**

You are advised to appear on **18-08-2023** at 10-30 a.m. before the said court either in person or through an Advocate failing which